కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు
గాజువాక, స్టీల్‌ప్లాంట్ ప్రాంతాలకు
విలేఖరులు కావలెను.
సెల్: 8247526179

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 18 విశాఖపట్నం, 21 అక్టోబరు 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## విశాఖ ఎయిర్ పోర్టులో హైజాక్ కలకలం



### ఎయిర్‌పోర్టులో మాక్‌డ్రిల్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ విమానాశ్రయం అసలే డిఫెన్స్‌కు చెందినది కావడంతో అక్కడ భద్రత చాలా కట్టుదిట్టంగా ఉంటుంది. అలాంటి విమానాశ్రయంలో ఓ విమానం హైజాక్‌కి గురైంది. హైజాకర్లు హెచ్చరించడంతో ప్రయాణికులు అందరూ బెంబేలెత్తి పోతున్నారు. విమానం టేక్ ఆఫ్‌కి సిద్ధంగా ఉంది. విమానంలోని ప్రయాణికులు ఒకటే అరుపులు కేకలు. దీంతో సమాచారం ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్‌కి అందింది. అక్కడ నుంచి యుద్ధ ప్రాతిపదికన క్షణాల్లో భద్రతా దళాలకు ఆ సమాచారం చేరింది.

వెంటనే నావికాదళం, విమానాశ్రయ భద్రతా బలగాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భద్రతా దళాలు క్షణం ఆలస్యం చేయకుండా విమానాశ్రయానికి చేరుకున్నాయి. చాకచక్యంగా భద్రతా బలగాలు విమానాశ్రయంలోకి, అనంతరం విమానంలోకి చొచ్చుకు వెళ్లాయి. ప్రాణాలకు తెగించి భద్రతా బలగాలు హైజాకర్లపై ఒత్తిడి పెంచాయి. విమానం టేక్ ఆఫ్ కాకుండా సాంకేతిక పరిజ్ఞానంతో రన్వే మీద నిలిపివేయగలిగాయి. ప్రయాణికుల ప్రాణాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా హైజాకర్లని అదుపులోకి తీసుకోగలిగాయి. దీంతో ఒక్కసారిగా ప్రయాణికులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విమానాశ్రయంలో జరిగిన ఈ దృశ్యాన్ని చూసిన వాళ్లు షాక్‌కి గురయ్యారు.

ఆగండి ఇదంతా నిజం అనుకునేరు, ఇది ఒక మాక్ డ్రిల్ మాత్రమే. ఏదైనా విమానం హైజాక్‌కు గురైనప్పుడు కానీ ఏదైనా భారీ ప్రమాదానికి గురై ప్రయాణికులు మృత్యువాత పడ్డప్పుడు తక్షణం భద్రతా బలగాలు స్పందించాల్సిన తీరు, అనుసరించాల్సిన ఎస్ఓపీల గురించి ఏటా అన్ని విమానాశ్రయాల్లోనూ ఇలాంటి మాక్ డ్రిల్‌లు నిర్వహిస్తుంటారు. భద్రతా బలగాల సన్నద్ధత, సమర్థత వ్యూహాల, ప్రణాళికల సామర్థ్యాన్ని మెరుగు పరచడానికి ఇలాంటి మాక్ డ్రైవ్‌లు దోహదం చేస్తుంటాయి.

**ఐఎన్ఎస్ డేగాలో**

విశాఖలో నేవి, ఆర్మీ బలగాలు వినియోగించే విమానాశ్రయం పేరు ఐఎన్ఎస్ డేగా. అంటే "ఇండియన్ నెవల్ ఎయిర్ స్టేషన్ డేగా" అని. అక్కడ భద్రతా బలగాల అనుమతి లేకుండా చీమ కూడా దూరదు. అలాంటి ఐ ఎన్ ఎస్ డేగా లో యాంటీ హైజాక్ మాక్ డ్రిల్ నిర్వహించింది నేషనల్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ వింగ్. అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలన్న విషయాలపై అవగాహన కల్పించాలన్నదే ఈ మాక్ డ్రిల్ లక్ష్యం. ఎయిర్ పోర్ట్‌ల వద్ద వివిధ దశలలో భద్రతా బలగాలు పహారా కాస్తూ ఉంటాయి. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ -సీఐఎస్ఎఫ్, మెరైన్ కమాండోలు తో పాటు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ , ఇండియన్ నేవీ దళాలు నిరంతరం పహారా కాస్తూ ఉంటాయ్.

(మిగతా 2లో)

## ఆరవరోజు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు

- ఉదయం శ్రీ మలయ్యప్పస్వామివారు మోహినీ రూపంలో శృంగార రసాది దేవతగా సర్వాలంకారభూషితుడై దర్శనమిచ్చారు
- మరోపక్క తిరుచ్చీపై శ్రీకృష్ణుడు అలంకృతుడై అభయమిచ్చారు



**తిరుపతి, (విశాఖ సమాచారమ్):** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో వైభవంగా శ్రీవారి గరుడవాహన సేవ జరిగింది. లక్షలాది భక్త హృదయాలలో నిలచిన పోయిన, అఖండ కోటి బ్రహ్మాండ నాయకుడి గరుడవాహన సేవ తిలకించేందుకు వచ్చిన భక్త కోటి, శ్రీవారి బ్రహ్మోత్సవాల చరిత్రలో మరుపు రాని రోజు శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఆరవరోజు ఉదయం స్వామి వారికి హనుమంత వాహన సేవ నిర్వహించారు .

మలయాప్ప స్వామి హనుమంత వాహనం పై భక్తులకు అభయ ప్రదానం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి శ్రీవారి వాహన సేవ తిలకించారు.

రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు గజ వాహన సేవ, సాయంత్రం 4 గంటలకు శ్రీవారి, అత్యంత విశేష మైన పుష్పక విమాన సేవ కన్నుల పండుగగా జరిగింది. మూడు సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే అధిక మాసం సందర్భంగా నవరాత్రి బ్రహ్మోత్సవాలలో పుష్పక విమాన సేవ నిర్వహణ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం యుపిహెచ్‌సి అంబేద్కర్ కోలనీ పరిదిలో గల గాంధీ నగర్ సచివాలయంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు సందర్శించి పలు సూచనలు చేశారు. పేషెంట్‌లతో సంబాషించి ఈ జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషలిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇవి గ్రామీణ ప్రాంతం ఐన సొంట్యం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో గల కణమాం, రేవిడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో గల అయినాడ, మరియు పట్టణ ఆరోగ్య కేంద్రములలో గల 23 సచివాలయాలలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతం 2 కేంద్రములలో ఓపి సాయంత్రం 06:00 గంటల వరకు 953 మంది, పట్టణ ప్రాంతంలో 5540 మందికి మొత్తం 6493 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. పైన చూసిన ఓపిలో స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు గారు తెలియచేశారు.

ఈ వైద్య శిబిరాల్లో

(మిగతా 2లో)

## రాజశ్యామల అమ్మవారి అనుగ్రహంతో ఎందరో ఉన్నతస్థాయికి ఎదిగారు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతావనిలో శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారు కొలువుదీరిన ఏకైక క్షేత్రం విశాఖ శ్రీ శారదా పీఠమేనని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి స్పష్టం చేసారు. తమ పీఠంలో విరాజిల్లుతున్న అమ్మవారిని ఆరాధించి ఎందరో ఉన్నత స్థాయికి చేరారని తెలిపారు. ముఖ్యమంత్రుల నుండి సామాన్యుల వరకు ఎంతోమంది రాజశ్యామల అనుగ్రహం పొందారని, కృతజ్ఞతగా పీఠానికి భక్తులుగా మారారని అన్నారు. శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా చినముషిడివాడలోని పీఠ ప్రాంగణంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసాలకు విశేష స్పందన లభించింది. అక్షరాభ్యాసాలు, సరస్వతీ పూజకు పెద్ద ఎత్తున హాజరైన భక్తులనుద్దేశించి స్వరూపానందేంద్ర స్వామి మాట్లాడారు. పూర్వకాలం తరహాలోనే సశాస్త్రీయంగా అక్షరాభ్యాసాలు, సరస్వతీ పూజలను తమ పీఠంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆలయాల్లో కన్నా పీఠ ప్రాంగణాల్లో ఈ పూజలు జరిపించుకోవడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయని వివరించారు. పీఠాల్లో అక్షరాభ్యాసాలు, సరస్వతీ పూజలు నిర్వహించడానికి ముహూర్తంతో పని లేదని, ఏ సమయంలోనైనా జరిపించవచ్చని స్పష్టం చేసారు. శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి అనుగ్రహంతో మేధావులు పెరగాలని, పిల్లల్లో విజ్ఞానం నిండి నిబిడీకృతం కావాలని స్వరూపానందేంద్ర స్వామి ఆకాంక్షించారు. మూలా నక్షత్రం సందర్భంగా 784 మంది పిల్లలు సామూహిక అక్షరాభ్యాసాల్లోను, 432 మంది విద్యార్థినీవిద్యార్థులు సరస్వతీ పూజల్లోను పాల్గొన్నారు. పూజల్లో పాల్గొన్న బాల

(మిగతా 2లో)

## కలెక్టర్ గుప్పిట్లో కనకదుర్గ అమ్మవారి ఆలయ తాళాలు

### రాత్రి 12 గంటలకే ఆలయ ప్రాంగణారికి చేరుకున్న కలెక్టర్

### అడ్డదారి ద్వారాలన్నీ మూసివేత



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** కనకదుర్గ అమ్మవారికి సామాన్య భక్తులకు త్వరిత గతిన దర్శనం కల్పించేలా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఇందులో భాగంగా గురువారం రాత్రి ఆయన ఆలయానికి చేరుకున్నారు. కొండ కింది భాగం నుంచి క్యూ లైన్‌లో ఉన్న భక్తుల సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కారం కోసం అక్కడే ఉన్న అధికారులను సమాయత్తం చేస్తూ కొండపైకి చేరారు. అనంతరం ఆయన అడ్డదారిలో దర్శనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న కొంతమందిని నియంత్రించారు. అంతటితో ఆగకుండా అటువంటి అవకాశాలు ఉన్న మార్గాలు ఏవైతే ఉన్నాయో ఆ మార్గాలన్నింటికీ సిబ్బందితో తాళాలు వేయించారు. ఆ తాళాలు మొత్తం తన గుప్పిట్లో పెట్టుకున్నారు. ప్రొటోకాల్ ఉన్న వివిఐపిలకు విఐపి క్యూలైన్ ద్వారా మాత్రమే దర్శనం చేసుకునేలా అక్కడ ఉన్న సిబ్బందిని కఠినంగా ఆదేశించారు. దర్శనాల విషయంలో స్వార్థంతో ఎవరైనా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దేవాలయం లోపల భాగంలో కూడా అన్ని ద్వారాలు దగ్గరుండి మూయించేశారు. అర్ధరాత్రి రెండు గంటలకు దర్శనాలు ప్రారంభం కాగానే ఆయన క్యూలైన్లు పరిశీలించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించారు. భక్తుల రద్దీని క్రమ పద్ధతిలో నియంత్రించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## కనకదుర్గకు పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి





**విజయవాడ,** దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా విజయవాడ కనకదుర్గ అమ్మవారికి రాష్ట్ర ప్రజల తరపున పట్టువస్త్రాలను, పసుపు, కుంకుమలను సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి సమర్పించారు. ఇంద్రకీలాద్రిపై సీఎం వైయస్.జగన్‌కు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. దుర్గమ్మకు రాష్ట్ర ప్రజల తరపున పట్టువస్త్రాలు సమర్పించి, అమ్మవారిని దర్శించుకున్నారు.

సీఎం వైయస్.జగన్‌కు వేద ఆశీర్వచనంతో పాటు అమ్మవారి తీర్థ, ప్రసాదాలు, చిత్రపటం అర్చకులు, ఉపముఖ్యమంత్రి (దేవాదాయ, ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ, దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ఈవో కే.ఎస్.రామారావు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు హోంశాఖ మంత్రి తానేటి వనిత, గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కర్నాటి రాంబాబు, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**(మొదటి పేజీ తరువాయిలు)**

## విశాఖ ఎయిర్ పోర్ట్‌లో హైజాక్ కలకలం

ఈ సెక్యూరిటీ ఏజెన్సీలు ఇండియన్ నేవీకి చెందిన ఓ విమానంతో సృష్టించిన మాక్ సిట్యుయేషన్‌తో ఈ యాంటీ-హైజాక్ ఎక్సర్‌సైజ్ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఎయిర్ పోర్ట్ అథారిటీ

ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. గతంలో జరిగిన, ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న ఘటనలను దృష్టిలో ఉంచుకుని హైజాక్ బెదిరింపులను ఎదుర్కోవటానికి ఆకస్మిక ప్రణాళిక, సామర్థ్యాన్ని పరీక్షించడం ఈ తరహా మాక్ డ్రిల్‌ల ముఖ్య లక్ష్యం అని అధికారులు వెల్లడించారు.

**నేవల్ డోర్నియర్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను వినియోగించి:** భద్రతా దళాలు ఈ డ్రిల్ కోసం నేవల్ డోర్నియర్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను ఉపయోగించాయి. డ్రిల్ పూర్తయిన తర్వాత హైజాక్ జరిగిన సమయంలో ఎలా నడుచుకోవాలనే అనే విషయాలపై అవగాహన కల్పించారు. భవిష్యత్ లో ఎదురయ్యే ఆకస్మిక సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ SOPలను నిర్వహించారు. విమానాశ్రయాల ప్రణాళిక సామర్థ్యాన్ని పరీక్షించేందుకు అలాగే హైజాక్ పరిస్థితిలో అన్ని ఏజెన్సీలకు వారి సంబంధిత బాధ్యతలను గుర్తు చేయడం, వాటిని ప్రాక్టీస్ చేయించే లక్ష్యంతో నేషనల్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ దేశంలోని అన్ని విమానాశ్రయాల్లో ఈ తరహా మాక్ డ్రిల్ నిర్వహిస్తుంది. అందులో భాగంగానే విశాఖపట్నం విమానాశ్రయంలో ఐఎన్ఎస్ డెగా మాక్ డ్రిల్ నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, గౌరవ వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, బి.నాగభూషణం, ఎంపీహెచ్ఈఓ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాజశ్యామల అమ్మవారి అనుగ్రహంతో ఎందరో ఉన్నతస్థాయికి ఎదిగారు

బాలికలకు రాజశ్యామల సన్నిధిలో పూజలందుకున్న పుస్తకాలను, పెన్నులను విశాఖ శ్రీ శారదాపీఠం బహుకరించింది. సరస్వతీ మాత అవతారంలో రాజశ్యామల శరన్నవరాత్రి ఉత్సవాలలో శుక్రవారం రాజశ్యామల అమ్మవారు సరస్వతీ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఎ ఎ గోపూజ చేసి దేవతామూర్తుల ఆలయాలను సందర్శించిన అనంతరం సరస్వతీ దేవి అలంకరణకు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోపక్క లోక కళ్యాణార్థం చేపట్టిన రాజశ్యామల యాగం కొనసాగింది. దేవీ భాగవత పారాయణ, నవావరణార్చన, సాంస్కృతిక ఆరాధన తదితర కార్యక్రమాలను యదావిధిగా నిర్వహించారు, పండిత రత్న డాక్టర్ ప్రభాకర కృష్ణమూర్తి శబరి వృత్తాంతంపై ప్రవచనం చేసారు

## కలెక్టర్ గుప్పిట్లో కనకదుర్గ అమ్మవారి ఆలయ తాళాలు

వివిధ రూపాలలో సేవలు అందిస్తున్న స్వచ్ఛంద కార్యకర్తల ప్రతినిధులతో మాట్లాడి భక్తుల ఇబ్బందులను తక్షణమే ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. సామాన్య భక్తులకు సులభతరమైన దర్శన భాగ్యం కల్పించేందుకు ఆయన నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగినా తక్షణమే స్పందించేందుకు వినాయకుడి గుడి సమీపం నుంచి కొండపై వరకు నిర్ణయాధికారం కలిగిన సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లతో సహా పోలీసు, రెవెన్యూ, అధికారులను సమన్వయం చేస్తూ అలుపెరుగని సైనికునిలా కలియ తిరుగుతూ సూచనలు అందించారు తెల్లవారుజామున అమ్మవారి ప్రధాన ఆలయం వద్ద ఇ ఒ రామ రావు తో కలసి కలెక్టర్ ఎస్. డిల్లీరావు దీపారాధన చేసి సరస్వతి దేవికి పూజలు చేశారు. జిల్లాలో ప్రతి ఒక్కరు విద్యా బుద్ధులు జ్ఞానం, విజ్ఞానాన్ని ప్రసాదించే లా అనుగ్రహించాలని జగన్మాతను వేడుకున్నట్లు కలెక్టర్ డిల్లీ రావు తెలిపారు.

## ఆదర్శమూర్తి ఆదిమూలం సత్యనారాయణ : మణికంఠ స్టాఫ్



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తగరపువలస మణికంఠ స్వీట్స్ అధినేత ఆదిమూలం సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఆయన స్నేహితులు, స్టాఫ్ పలు సేవా కార్యక్రమాలు చేసారు. మణికంఠ సేల్స్ మేన్స్ చిట్టివలస సంతపేట ఎస్.సి. కోలనీలో ఉన్న అగ్నిప్రమాదంలో పూరి గుడిసె ధగ్ధం అయిన బాధితులు బి.భరత్ కుమార్ రాజు, గౌరీ దుర్గా కామేశ్వరిలకు రూ. 2 వేలు అందజేసారు. అదేవిధంగా మణికంఠ బేకరీ సేల్స్ మేన్, ఐసింగ్ స్టాఫ్ మూడు పేద కుటుంబాలకు బియ్యం బస్తాలను అందించారు. అంతే కాకుండా వెంపాడ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు, వెంపాడ శ్రీనివాస్ రెడ్డి, వాసు తగరపువలస బిఎన్ డబ్ల్యు ఫుడ్ బ్యాంకు వద్ద నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వెంపాడ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మణికంఠ అధినేత సత్యనారాయణ ఎన్నో కుటుంబాలకు ఉపాధి కల్పించారని చెప్పారు. ఎన్నో కుటుంబాలు ఈరోజున ఇబ్బందులు పడకుండా వేరేప్రాంతం వలస పోకుండా ఉన్నాయంటే తగరపువలసలో మణికంఠ బేకర్స్ కారణమని అన్నారు. ఎంతో మంచి పేరు తెచ్చుకున్న సత్యనారాయణ మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరిపించుకోవాలనీ ఆకాక్షిస్తున్నట్లు చెప్పారు.

# జోన్ -6 లో రోడ్డు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జి.వి.ఎం.సి పరిధిలో అభివృద్ధి పనులలో భాగంగా 6వ జోన్ గాజువాకలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జి.వి.ఎం.సి కమిషనర్ సి.ఎమ్.సాయి కాంత్ వర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జోన్ 4, 6 అధికారుల తో కలిసి పలు రోడ్డు అభివృద్ధి పనులను, ప్రతిపాదిత పెట్రోల్ బంకుల కొరకు స్థలాలను పరిశీలించారు. ఈ పరిశీలనలో ముందుగా కమిషనర్ నాల్గవ జోన్ కాన్వెంట్ జంక్షన్ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ సమీపంలో హెచ్పిసిఎల్ వారిచే జి.వి.ఎం.సి కొరకు పెట్రోల్ బంకు ప్రతిపాదన కొరకు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం గాజువాక జోనల్ ఆఫీస్ సమీపంలో నున్న ఖాళీ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించి పూర్తి వివరాలు తో కూడిన ప్రతిపాదనను సమర్పించమని జోనల్ కమిషనర్ సింహాచలంను, చీఫ్ సిటీ ప్లానర్ సునీతకు కమిషనర్ ఆదేశించారు. అనంతరం గాజువాక కణితి రోడ్డు వంటిల్లు జంక్షన్ నుండి బీసీ రోడ్డు మార్కెట్ వరకు రోడ్డు విస్తరణ పనులు పరిశీలించి ఒక మూడు వారాల్లో రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని, వారం రోజుల్లో రోడ్డుకు సంబంధించిన అడ్డంకులను సరిచేసి, ఆటంకంగా ఉన్న నీటి పైపులైన్లను మార్చి సరి చేయాలని, ఏసిపి మహాలక్ష్మికి, కార్యనిర్వాహక ఇంజనీర్ గోవిందరావుకు కమిషనర్ ఆదేశించారు. కూర్మన్నపాలెం నేషనల్ హైవే నుండి దువ్వాడ ఫ్లైఓవర్ పెట్రోల్ బంక్ వరకు చేపట్టిన 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులతో పాటు, కాలువలు, డివైడర్లు, ఫుట్పాత్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందంగా తీర్చిదిద్దాలని జోనల్ కమిషనర్ సింహాచలం కు సంబంధిత అధికారులకు కమిషనర్ ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా సంరక్షించాలని సిసిపి సునీత కు, ఎస్టేట్ అధికారి ఆనంద్ కు కమిషనర్ ఆదేశించారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో సిసిపి సునీత, జోనల్ కమిషనర్లు శివప్రసాద్, సింహాచలం, ఎస్.ఈ గోవిందరావు ఈ.ఈ మత్స్య రాజు, ఏసీపీలు వినయ్ ప్రసాద్, శ్రీలక్ష్మి, ఏ.ఎం.ఓ.హెచ్ సి.హెచ్. సత్య నారాయణ, ఏఈలు, వార్డు కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** శరన్నవరాత్రి ఉత్సవాలు యలమంచిలి పట్టణం,గ్రామీణ ప్రాంతంలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శుక్రవారం కనకదుర్గమ్మ వారు సరస్వతీ దేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం కావడంతో భక్తజనుల అజ్ఞానాన్ని తొలగించి,జ్ఞాన జ్యోతి వెలిగించే జ్ఞాన ప్రదాయినీ సరస్వతి దేవిగా భక్తుల నీరాజనాలు అందుకుంటున్నారు.ఆశ్వయుజ శుద్ధ షష్టి శరన్నవరాత్రి మహోత్సవాల్లో ఈ శరన్నవరాత్రుల్లో మూలా నక్షత్రానికి అధిక ప్రాధాన్యత ఉంది. దుర్గాదేవి చదువుల తల్లి సరస్వతీదేవి రూపంలో దర్శనమిచ్చే రోజు బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతీదేవిని పురాణాలు వర్ణించాయి. శ్వేతపద్మాన్ని అధిష్టించి, వీణ, దండ,అభయ ముద్రతో భక్తుల అజ్ఞాన తిమిరాలను ఆమె దూరం చేస్తుందనేది అనాది విశ్వాసం.త్రిశక్తుల్లో సరస్వతి మూడో శక్తి రూపం. సంగీత సాహిత్యాలకు అధిష్టాన దేవత. ఈ తల్లిని ఆరాధించడం వల్ల బుద్ధి వికాసం, విద్యాలాభం, కలుగుతాయి.చింతామణి, జ్ఞాన, నీల, ఘట, కిణి, అంతరిక్ష,మహా సరస్వతులుగా సప్తనామాలతో విలసిల్లే వాగ్దేవి ప్రాణుల నాలుకపై నర్తించే బుద్ధి ప్రదాయినిగా కొలుస్తారు.ఈ సందర్భంగా పట్టణంలో పలు వార్డులలో ఏర్పాటు చేసిన దుర్గమ్మవారి పందిర్లు,దుర్గా దేవి కొలువైయున్న ఆలయాలలో విద్యార్థులు పాల్గొని సరస్వతి దేవికి పూజలు చేశారు. మండలంలో రేగుపాలెం సర్పంచ్ రాజాన మహాలక్ష్మి శ్రీనుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి పందిరి వద్ద విశేషంగా విద్యార్థులతో సరస్వతి దేవి పూజ చేయించి విద్యార్థులకు ఆమె స్వయంగా పుస్తకం, పెన్నులు అందజేశారు.

# జివిఎంసి లో శ్రీశ్రీశ్రీ దుర్గ అమ్మవారి అన్న సమారాధన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో శ్రీశ్రీశ్రీ దుర్గ అమ్మవారి నవరాత్రుల్లో భాగంగా ధర్మ కర్త ఓమ్మి సురేష్, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్య క్రమాన్ని శుక్రవారం జివిఎంసి అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాసరావు, ఎస్ ఎస్ వర్మ, డాక్టర్ వి సన్యాసిరావు పాల్గొని ప్రసాద వితరణ చేశారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్లు మాట్లాడుతూ జివిఎంసి ప్రధాన కార్యాలయంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ దుర్గా అమ్మవారి అన్న ప్రసాద వితరణలో పాల్గొనడం ఎంతో సంతోషమన్నారు. అలాగే ప్రతి ఏట అమ్మవారి నవరాత్రుల్లో ఉత్సవాల నిర్వహణతోపాటు వార్షిక ఉత్సవం ఘనంగా ఆలయ కమిటీ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రసాద వితరణ కార్యక్రమంలో జివిఎంసి ఉద్యోగులతో పాటు సుమారు 1000 మంది పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారని తెలిపారు.

అనంతరం ఆలయ ధర్మకర్త ఒమ్మి సురేష్ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల నుండి జివిఎంసి ఆవరణలో దుర్గమ్మ సేవలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారని తెలిపారు. అన్న ప్రసాద వితరణకు సహకరించిన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ, జివిఎంసి ఉన్నతాధికారులు, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు జగన్, రాజు, హరి గోపాల్, వాసు, అప్పలరాజు అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# పి.ఎం.ఇ.జి.పి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఖాదీ విలేజ్ ఇండస్ట్రీ కమిషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ .ఎఫ్. షఫీ స్పష్టం చేశారు. శుక్రవారం విశాఖ నగర పరిధి సింహాచలం ఎస్. ఆర్. నగర్లో కె.వి.ఐ.సి డివిజన్లో ఆఫీసు విశాఖపట్నం వారిచే ప్రారంభించిన ఎగ్జిబిషన్ ను ఆయన ప్రారంభించారు. ఖాదీ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు జగనన్న ఈ ఎగ్జిబిషన్లో ఇప్పటి వరకూ పి ఎం ఇ జి పి పథకం కింద సబ్సిడీతో కూడుకున్న రుణాన్ని అందుకుని తయారుచేసే ఉత్పత్తులను ప్రదర్శిస్తూ అమ్ముకునే వీలుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తూ ఎస్ ఎఫ్ షఫీ మాట్లాడారు. ఔత్సాహికులకు వ్యాపార రంగంలో రాణించడానికి పి. ఎం. ఇ .జి. పి పథకం ఎంతో ప్రయోజకమన్నారు. గ్రామీణ ప్రాంతంలో 35 శాతం పట్టణ ప్రాంతంలో 25 శాతం సబ్సిడీతో అన్ని రకాల వ్యాపారాలకు రుణాలు పొందవచ్చు అన్నారు. ఎగ్జిక్యూటివ్ టి. ప్రభాకర్ మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ లను నిర్వహించడం ద్వారా మరింత మంది లబ్ధిదారులు ముందుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నోడల్ అధికారి డి సుబ్రమణ్యం మాట్లాడుతూ సబ్సిడీ రుణాలు పొంది నూతన పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి విశాఖపట్నం డివిజన్ కార్యక్రమంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటామ న్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ఎం. సత్యనారాయణతో పాటు ఖాదీ, బండారు, ఆప్కో, ఏటికొప్పాక లక్క బొమ్మలు, ఆర్గానిక్ ఆయిల్స్ వంటి ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపారస్తులు పాల్గొన్నారు.

**పంచాంగం**

శనివారం 21-10-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వయుజ మాసం

తిథి : శు. సప్తమి రా. 07.26
నక్షత్రం : పూర్వాషాఢ రా. 06.32
వర్జ్యం : రా. 02.08 ల 03.38

## జీవీఎంసీ పట్టణంలోని ఉద్యానవనాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖ నగరపాలక సంస్థ అనకాపల్లి జోన్ పర్యటనలో భాగంగా 82 వ వార్డు 13 వ సచివాలయం పరిధిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శుక్రవారం జివిఎంసి ప్రధాన కమిషనర్ శ్రీకాంత్ వర్మ సందర్శించారు. శిబిరంలో అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మందపాటి సునీత ఆయనకు 82 వ వార్డు పరిధిలో ఉన్న సమస్యలను వివరించారు. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పట్టణ స్మశాన వాటిక, ఉద్యానవనాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ గ్రౌండ్లో పలువురు స్థానికులు ప్రతి నిత్యం వాకింగ్ చేస్తున్నందున వారి నడకకు వీలుగా వాకింగ్ ట్రాక్ తో పాటు అన్ని విధాలుగా ఆధునికరించి, అభివృద్ధి చేయాలని కోరారు. వార్డు పరిధిలో రహదారులు, కాలువల నిర్మాణ పనులను మంజూరు చేసి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, 84 వ వార్డు ఇంఛార్జి కోరుకొండ రాఘవ, జోనల్ కమిషనర్ వెంకటరమణ, పార్టీ నాయకులు గైపూరి రాజు, కోన ఉమ, తాటికొండ జీవన్, మొగలపల్లి సుబ్బారావు, కారుకుండి కన్నబాబు, కూండ్రపు సత్తిబాబు, పేలూరి కళ్యాణ్, డానియల్, జోన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి ఆపన్న హస్తం



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ వద్ద పలువురు తమ కష్టాలను చెప్పి, ఆర్థిక సహాయం కోరుతూ ముఖ్యమంత్రికి వినతులు అందించగా.. తప్పకుండా ఆదుకుంటామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వెంటనే ఆర్థిక సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన కు ఆదేశాలు ఇచ్చారు... రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు లబ్ధిదారులను పిలిపించి శుక్రవారం తన కార్యాలయంలో 6 మంది బాధితులకు లక్ష రూపాయలు చొప్పున చెక్కులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అందించారు..లక్ష రూపాయలు ఆర్థిక సహాయం తో పాటు అనారోగ్యం తో బాధపడుతున్న వారికి తదుపరి వైద్య సహాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, అలాగే ఉద్యోగాలు అడిగిన వారికి ఉపాధి కల్పన దిశగా అవకాశాలు కల్పించేందుకు దృష్టి పెట్టామని కలెక్టర్ వివరించారు.

**వినతి పత్రాల వివరాలు:**

కౌతాళం మండలం, కామవరం గ్రామ నివాసి యు.అశోక్ పొలం పనులు చేసుకునే తనకు ఊపిరితిత్తుల్లో నీరు చేరినందున డాక్టర్లు ఆపరేషన్ చేయాలన్నారని, ఆర్థిక సహాయం చేయాలని ముఖ్యమంత్రి కి విన్నవించుకున్నారు..

ఎమ్మిగనూరు మండలం హెచ్.కైరవాడి గ్రామ నివాసి కురువ రాజు 2021 సంవత్సరంలో కూలిపనికి వెళ్ళినప్పుడు తన 6 సంవత్సరాల వయసులో తన కూతురు విద్య అగ్ని ప్రమాదానికి గురి కాగా రెండు లక్షల రూపాయలు ఖర్చు అయిందని, తన కుమార్తెకు పింఛను మంజూరు చేసి కూలి పనులు చేసుకుని జీవిస్తున్న తన కుటుంబాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు..

ఎమ్మిగనూరు నివాసి షేక్ రేష్మా తన కూతురు షేక్ యాస్మిన్ ఐదు సంవత్సరాల క్రితం బ్రెయిన్ క్యాన్సర్ బారిన పడి దురదృష్టవశాత్తు రెండు కళ్ళు కోల్పోవడం జరిగిందని, కూలి పని చేస్తూ జీవనం వెళ్లదీస్తున్న తమను ఆదుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు.

ఎమ్మిగనూరు మండలం దైవందిన్నె గ్రామానికి చెందిన బి.భాస్కర్ తన కుడి కాలుకు ఆపరేషన్ చేయించుకున్నానని, మూడు లక్షల రూపాయలు ఖర్చు అయిందని, ఇప్పటికీ మందులు వాడుతున్నానని, వికలాంగ పెన్షన్ లేదా ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి అర్జీ సమర్పించుకున్నారు..

గోనెగండ్ల మండలం, పెద్దమర్రివీడు గ్రామానికి చెందిన డి.ఖాజావలి తాను గత ఆరు సంవత్సరముల నుండి కిడ్నీ వ్యాధి, యూరిన్ బ్లాడర్ సమస్యతో బాధపడుతున్నానని, ఇందుకోసం ప్రతి నెల సుమారుగా రూ.10,000/-లు ఖర్చు అవుతున్నాయని, తనకు పెన్షన్ , ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు.. ఆదోని మండలం మండిగిరి పంచాయతీకి చెందిన గొల్ల లక్ష్మన్న తన కుమార్తె శ్రావణి పుట్టుకతోనే మానసిక జబ్బుతో బాధపడుతుందని, ప్రతి నెలా సామాజిక పెన్షన్ రూపములో కేవలం రూ.3000/- లు మాత్రమే అందుతుందని, పెన్షన్ మొత్తాన్ని పెంచాలని కోరుతూ ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించారు.. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చేసిన సహాయానికి మనసారా ధన్యవాదాలు తెలిపారు.తమ బాధలు విని వెంటనే స్పందించి తమకు సాయం చేసిన గొప్ప మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంటూ కృతజ్ఞతలు తెలియజేశారు.చెక్కులు అందించిన జిల్లా కలెక్టర్ కు కూడా లబ్దిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి ఆ ర్వో మధుసూదన రావు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శనివారం 21-10-2023

# మనసు నిండిన వేళ

పిల్లలు మంచిదారిలో నడవాలని, మంచివారిగా పేరు గడించాలని ప్రతి తల్లి, తండ్రి ఆశిస్తారు. అందుకే వారిలో మంచిని నింపేలా పురాణ గాథలు, దేశభక్తుల కథలు, నీతి శతకాలను బోధిస్తారు, వల్లె వేయిస్తారు. దుష్టులతో సహవాసం వద్దని, సజ్జనుల సాంగత్యం ముద్దని పాఠాలు చెబుతారు. మంచికి పూర్తి వ్యతిరేకం చెడు. చెడు భావనలు, చెడు ప్రవర్తన మితిమీరడంవల్ల మనిషి బుద్ధి మారి తాను, తన వారు నాశనమైన కథలు ఎన్నో ఉన్నాయి. చెడు మార్గం వైపు నడిచేవారిని ఎవ్వరూ అంగీకరించరు. అందులో ఎంతో కొంత ఆనందం లభించినా అది తాత్కాలికమే.

దుష్టకేతు అనే రాజు ఎన్నో రాజ్యాలపై దాడి చేసి వాటిని హస్తగతం చేసుకొని రాక్షసానందం పొందేవాడు. బాధిత ప్రజల ఆక్రందనలు అతడికి మధురగీతాలుగా వినిపించేవి. అయినా అతడికి ఏ మాత్రం తృప్తి లేదు. ఏదో తెలియని బాధ. నిద్రాహారాలకు దూరమయ్యాడు. ఒకరోజు నారద మహర్షిని దర్శించి తన గోడు వెళ్ళ బోసుకొన్నాడు. 'ఇంతవరకూ నీకు తెలిసింది దోచుకోవడమే. ఇవ్వడంలోనే తృప్తి, ఆనందం ఉన్నాయని తెలుసుకో. ఈ రోజు నుంచి బీదలకు ఆహారం అందించు. నిరాశ్రయులకు ఆవాసాలు ఏర్పరచు. పరోపకారబుద్ధిని పెంచుకో' అని నారదుడు ఉపదేశించాడు. ఆ సలహాలు పాటించి దుష్టకేతు ముందుగా అన్నార్తుల కడుపు నింపాడు. తృప్తితో, నిండుమనసుతో వారు రాజును దీవించారు. కలకాలం వర్ధిల్లమని జేజేలు పలికారు. వారి కళ్లలో ప్రేమాభిమానాలు, ఆనందం స్పష్టంగా కనిపించాయి. తెలియని శాంతి ఏదో అతణ్ని ఆవరించింది. నిలువెల్లా తృప్తి నిండింది. నాటి నుంచి ఉపకారబుద్ధిని పెంచుకున్నాడు. గెలిచిన రాజ్యాల్ని తిరిగి అప్పగించాడు. ప్రజల మన్ననలు అందుకున్నాడు. అతడి మనసులో చెప్పలేని ఆనందం కలిగింది.

మంచి మనసుతో ఏ పనిచేసినా అది ఇచ్చే తృప్తి మాటల్లో చెప్పలేనిది. తృప్తికి మించిన సంతోషం లేదు. సంతోషంలేని జీవితం వృథా. ధనంవల్ల, ఆస్తిపాస్తుల వల్ల ఆనందం రాదు. అన్నీ ఉన్నా అను భవించలేని జీవితాలెన్నో. మనసుకు లేక కుంగిపోయేవారెందరో. మనశ్శాంతిని ప్రసాదించమని అర్థించిన ఆనందుడికి గౌతమబుద్ధుడు ఇచ్చిన సందేశం- రోజుకో మంచిపని చెయ్యి... అది ఇచ్చే తృప్తి నిన్ను శాంతపరుస్తుంది అని. ఉన్నంతలో, చేతనైనంతలో సేవల వైపు అడుగులు పడాలి. అది ఆర్థికమే కానక్కరలేదు. శ్రమ, మాట, సలహా సంప్రతింపులు- ఏవైనా కావచ్చు. పుట్టుకతో అందరూ మంచివారే. స్వార్థం, అహంభావం, సోమరితనం పెరిగిపోయి ఆక స్మికంగా ధనవంతులైపోవాలనే దురాలోచన మనిషిని చెడ్డవాడిగా అపమార్గంలో నడిపిస్తుంది. ఆ మార్గాన్ని ఆశ్రయించి దుష్టులుగా మారి లోక కంటకులవుతారు.

చెడు వల్ల నష్టాలు ఎక్కువ కాబట్టి ఎంత త్వరగా దాన్ని వదిలిపెడితే అంత మంచిది. మంచికి హాని తల పెట్టిన ఏ దుష్టుడూ ఏ యుగంలోనూ నిలవలేదు. భగవంతుడు ఎన్నో అవతారాల్లో ఎందరో దుష్టుల్ని దునుమాడాడు. చెడుపై చేసే యుద్ధంలో ఎప్పుడూ మంచిదే గెలుపు. చెడు నశిస్తే లోకానికి క్షేమం, లాభం. పండగల పరమార్థమిదే. జీవితం హాయిగా, ఆనందంగా గడవాలంటే మంచి పనులు చేపట్టాలి. ఏ మార్గాన్నైనా ఎంచుకొని సేవలందించాలి. సేవలందినవారి కళ్లలో కనిపించే తృప్తి మనసుకు హాయినిస్తుంది. మనసు నిండుతుంది. మనసు నిండిన వేళ మనిషి జీవితం, మకరందభరితం.







## 21 నుంచి 30 వరకు మిజోరం గవర్నర్ పర్యటన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు ఈ నెల 21 నుంచి 30వ తేదీ వరకు విశాఖపట్టణం జిల్లాలో పర్యటిం చనున్నారు.

ఈ క్రమంలో ఆయన 21వ తారీఖు మధ్యాహ్నం ఐజ్వాల్, కోల్కతా మీదుగా విశాఖపట్టణం చేరుకుంటారు. 23 వరకు స్థానికంగా జరిగే పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. 24న హైదరాబాద్ చేరుకొని అక్కడ కార్యక్రమాల అనంతరం 26వ తేదీన మరళా విశాఖపట్టణం చేరుకుంటారు. 30 తేదీ ఉదయం విశాఖపట్టణం ఎయిర్ పోర్ట్ నుంచి కోల్కతా మీదుగా ఐజ్వాల్ వెళ్లిపోతారు.

ఈ మేరకు సంబంధిత ఏర్పాట్లు చేయాలని సూచిస్తూ విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆన్లైన్ క్లాసులకు విశేష స్పందన



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** సిఆర్ మీడియా అకాడమి ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకు పర్యటనలో భాగంగా పాడేరు చేరుకున్నారు. అకాడమి ఛైర్మన్ను పిఎంఆర్సి అతిథి గృహంలో డిపిఆర్ఓ పి. గోవింద రాజులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు అకాడమి తరుపున శిక్షణలు అందిస్తున్నామన్నారు. జర్నలిస్టులకు వారి వారి స్వంత జిల్లాలో శిక్షణ ఇవ్వడంతో పాటు ఆన్లైన్ శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతోందని, ఆన్లైన్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్నామని వివరించారు. ప్రతి శనివారం వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను రప్పించి సంబంధిత అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతోందని, జర్నలిస్టులు, జర్నలిజం పై ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అదేవిధంగా జర్నలిస్టుల హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం కింద జర్నలిస్టు రూ. 1250లు చెల్లిస్తే సమాచార పౌర సంబంధాల శాఖ ప్రభుత్వం తరపున మరో రూ. 1250లు చెల్లిస్తుందని, తద్వారా అన్ని నెట్వర్క్ ఆసుపత్రిలలో ఉచిత చికిత్సలు పొందవచ్చన్నారు. అంతేకాక నిబంధనల మేరకు ఇన్సూరెన్స్ క్లెయిం చేసుకోవచ్చన్నారు.

జర్నలిస్టులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

ఛైర్మన్ను కలిసిన వారిలో డిపిఆర్ఓ వెంట సీనియర్ సహాయకులు పలకా శ్రీనివాస రావు, జూనియర్ సహాయకులు పి. సంధ్య, సిబ్బంది కె. మోహనరావు, పి. వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

## 'నాన్న ఉన్న ఏ ఇల్లు అయినా ఇంద్రప్రస్థమే'

### నాన్న ఔన్నత్యాన్ని చాటిన ఇంద్రప్రస్థం నాటకం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక గౌరీ సేవా సంఘం మల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కర్రీ రమేష్ మెమోరియల్ ఉభయ తెలుగు రాష్ట్రాల నాటకోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి అభినయ ఆర్ట్స్ గుంటూరు వారు ప్రదర్శించిన ఇంద్రప్రస్థం నాటకంలోని నటీనటులు తమ సహజ నటనలో జీవించి ప్రేక్షకులను మెప్పించారు. ప్రేమ పేరుతో యువతరం వెర్రిగా పరుగెడితే జీవితం విలువలు నాశనమైపోతాయని రచయిత చక్కటి సందేశాన్ని ఇచ్చారు. ప్రేమ అనేది సృష్టిలో గొప్పదే కానీ ప్రేమ అనేది హర్షించే దిగినదిగా ఉండాలి. ఇంద్రప్రస్థంఇతివృత్తం. సర్వేశ్వరరావు సౌభాగ్యవతి దంపతుల కుమారుడు సందీప్ సుభద్రయ్యనే ఆడపిల్ల తండ్రి సుభద్రయ్య కుమార్తె సౌందర్యను ప్రేమిస్తాడు. ప్రేమ కోసం తల్లిదండ్రులను సైతం ప్రేమికుల ఇద్దరూ ఎ దిరిస్తారు. అవసరమైతే ఇద్దరు లేచిపోయి పెండ్లి చేసుకుంటామని హెచ్చరిస్తారు. ఇటువంటి సమయంలో సర్వేశ్వరరావు ఆడపిల్ల తండ్రి ఆవేదనను తన కుటుంబ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రేమికులిద్దరిని తన ఇంట్లోనే ఉండమని కొన్ని కండిషన్ల ద్వారా వేరువేరుగా ఉండి తమ బ్రతుకు ప్రయాణం సాగించాలని చెబుతారు. షరతులకు సందీప్ సౌందర్యలు అంగీకరిస్తారు. సందీప్ సౌందర్యను సక్రమంగా ఆదరించకపోవడంతో ఇరువురి మధ్య అభిప్రాయ బేదాలు తలెత్తుతాయి. తండ్రి గొప్పతనాన్ని సౌందర్య, తల్లిదండ్రుల ఔన్నత్యాన్ని సందీప్ తెలుసుకోవడంతో నాటకం సమాప్తం అవుతుంది. ప్రతి కూతురు ప్రతి కొడుకు నాన్న యొక్క గొప్పతనాన్ని తెలుసుకోవలసిన సత్యం. అటువంటి నాన్న ఉంటే నే ఏ ఇల్లు అయినా ఇంద్రప్రస్థంలా వెలిగిపోతుంది. నాటకంలో కొడుకును ఉద్దేశించి సర్వేశ్వరరావు ప్రేమ అనేది నెగిసి చెక్కిన శిల్పం లా ఉండాలి, తల్లిదండ్రులకు పిల్లలు రెక్కలు వచ్చిన తర్వాత పక్షులలా ఎగిరిపోతారేమోనని భయం కంటే రెక్కలు తెగిన పక్షులలా ఏమైపోతారో అనే భయం వేస్తుంది అనే డైలాగులు, సౌందర్య తండ్రి సభద్రయ్య సర్వేశ్వరరావు తో మాట్లాడుతూ ఆడపిల్లను కోడి పిల్లను తన్నుకుపోయినట్టు ఎవరైనా తన్నుకు పోతారేమోను భయమేస్తుంది. ఆడపిల్ల తండ్రి భయంతో బతకాల్సి వస్తుందని, భుజంపై ఎత్తుకునే బిడ్డ ఎక్కడ చేజారిపోతుందోనని భయంతో బతకాల్సి వస్తుందని అంటారు. నాటక పతాక సన్నివేశంలో నాన్న ఔన్నత్యాన్ని చాటుతూ సౌభాగ్యవతి పాత్రలో టి లక్ష్మి చెప్పిన డైలాగులు ప్రతి ప్రేక్షకుని ఆలోచింప చేస్తాయి. ఆమె తండ్రి గొప్పతనాన్ని చెప్పిన మాటలు విని ప్రేమ జంట పశ్చాతాపం చెందిన సన్నివేశం ప్రేక్షకుల కంట తడి పెట్టించింది. అంతేగాక పలు సన్నివేశాల్లో తమ నటనాతో ప్రేక్షకుల కళ్ళల్లో నీళ్లు సుడులు తిరిగేలా సర్వేశ్వరరావు పాత్రలో రవీంద్ర రెడ్డి, సౌభాగ్యవతి పాత్రలో లక్ష్మి తమ హావభావాలతో ప్రేక్షకులను మెప్పించి చప్పట్ల ద్వారా హర్షం వ్యక్తం చేసేలా నటించారు. నాటక రచన గోపి సత్య ప్రకాష్ (స్నిగ్ధ), దర్శకత్వం ఎన్ రవీంద్ర రెడ్డి, ఇందులో పాత్రలు పాత్రధారులు సర్వేశ్వరరావుగా ఎన్.రవీంద్రారెడ్డి, సౌభాగ్యవతి గా టి లక్ష్మి, సుభద్రయ్యగా విసిహెచ్కే ప్రసాద్, సందీప్గా ఎన్ సూర్య, సౌందర్యగా కుసుమ సాయి నటించారు అనేకంటే జీవించారు. నాటకానికి పి లీలా మోహన్ సంగీతం సంగీత సహకారం అందించగా పచ్చల శేషగిరి ఆహారం, పచ్చల శివరామకృష్ణ రంగాలంకరణ లైటింగ్ సమకూర్చారు. నాటకం అనంతరం నాటక దర్శకుడు సర్వేశ్వరరావు పాత్రధారి అయిన ఎం రవీంద్రారెడ్డిని ప్రేక్షకులు అభినందించి నాన్న ఔన్నత్యాన్ని చాటిన ఆయన నటనను ప్రశంసించారు. తొలుత నాటకాన్ని లీడర్ సంపాదకులు వివి రమణమూర్తి జ్యోతి ప్రయోగాలను చేసి ప్రారంభించారు. కళాకారులను కనకదుర్గమ్మ ఆలయ ఛైర్మన్ కర్రీ సన్యాసి నాయుడు, లీడర్ సంపాదకులు రమణమూర్తి, ప్రముఖ రంగస్థల కళాకారులు దర్శకుడు చలసాని ప్రసాద్ సత్కరించారు. కార్యక్రమంలో నాటకాలు నిర్వహకుడు కేఎం నాయుడు, సోదర సమితి సంస్థ వ్యవస్థాపకులు కొణతాల పూర్ణచంద్రరావు, మల్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్యసురక్ష ప్రజలకు వరం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కె.కోటపాడురాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు వరమని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించి డాక్టర్లు, వైద్య సిబ్బంది, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి కె.సీట్లు అందజేశారు. ప్రతి ఇంటికి వాలంటీర్లు వెళ్లి సర్వే చేసి అరోగ్య వివరాలు నమోదు చేసుకుని వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా 105 రకాల మందులు అందజేస్తు న్నామని, 17 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, పేదల ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ ఉందనేందుకు ఈ కార్యక్రమం నిదర్శనమని ఆయన తెలిపారు. పింద్రంగి గ్రామంలో ఎక్కడికక్కడ మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజల అడుగాక ముందే వారి అవసరాలను తెలుసుకుని రోడ్లు డ్రైనేజీ, ప్రాధాన్యత భవనాలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో సరస్వతీ హెూమం



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మండలం పద్మనాభరాజుపేట గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఇక్కడి అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సంధర్బంగా ఆలయం వద్ద కలిగట్ల శ్రీనుబాబు, మాధురి దంపతుల ఆధ్వర్యంలో అర్చకులు గౌరీ శంకర్ శర్మ మంత్ర ఉచ్చరణ నడుమ సరస్వతి హెూమం, అక్షరభ్యాసం కార్యక్రమాలను జరిపించారు. ఇందులో పాల్గొన్నవారంతా ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేసారు. అంతకముందు దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొగ్గా బుజ్జి, జెర్రిపోతుల తిరుబాబు, రాయివరపు వెంకట్రావు, కలిగట్ల ఈశ్వరరావు, కలిగట్ల గణేష్, యడ్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కూండ్రంలో 'బాబుతో నేను' ఇంటింటి ప్రచారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని, కుంద్రం గ్రామంలోజరిగిన 'బాబుతో నేను' కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని మహిళలకు కరపత్రాలను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి చంద్ర బాబు నాయుడిపై వైసిపి ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసులను ప్రజలకు వివరించారు. అంతకు ముందు గ్రామంలోని భవాని మాలధారణ భక్తులతో కలిసి చంద్ర బాబు నాయుడు క్షేమంగా తిరిగి రావాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# చిన్న వయస్సులో గుండె సమస్యలకు కారణాలు



శరీరంలో గుండె ఎంతో ముఖ్యమైన భాగం. మన శరీరం అంతటికీ గుండె రక్తాన్ని సరఫరా చేస్తుంది. రక్తం ద్వారా ఆయా శరీర భాగాలకు ఆక్సిజన్ అందించడంలో దీని పాత్ర చాలా కీలకమైంది. గుండెలో చిన్న సమస్య ఉన్నా ప్రాణాంతకం అయ్యే ప్రమాదం ఉంది. కొవిడ్ మహమ్మారి తర్వాత గుండె సమస్యలు మరింత ఎక్కువయ్యాయి. ఇంతకు ముందు వయసు పైబడిన వారు మాత్రమే గుండె బబ్బులు, గుండెపోటుకు గురయ్యేవారు. ఇప్పుడు యువతలోనూ గుండెపోటు మరణాలు కేసులు పెరుగుతున్నాయి. ఇటీవల చాలా మంది సెలబ్రిటీలు హార్ట్ ఎటాక్, హార్ట్ ఫెయిల్యూర్ కారణంగా మరణించారు. ఒత్తిడి, ఆహార అలవాట్లు, నిద్రలేమి, శారీరక శ్రమ లేకపోవడం, శ్రమ అధికమైనా గుండె సమస్యలకు దారితీస్తుంద ని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. మనకు ఎంతగానో ఇష్టమైన ఆహార పదార్థాలు, మన హృదయానికి శత్రువని తాజా అధ్యయనంలో తేలింది. మీరు పాస్తా, పేస్ట్రీలు, వైట్ రైస్ తినడానికి ఇష్టపడితే.. మీ గుండె ధమనులు చిన్న వయస్సులోనే పనిచేయడం మానే స్తాయి. దీనిని మెడికల్ భాషలో ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ అని అంటారు.

**ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ అంటే** చిన్న వయసులోనే గుండె సమస్యలు రావడాన్ని ప్రీమెచ్యూర్ హార్ట్ డిసీజ్ అంటారు. ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ ఈ వర్గంలో వస్తుంది, దీనిని CAD అని కూడా పిలుస్తారు. CAD కారణంగా ధమనులలో (అథెరోస్క్లెరోసిస్) ఫలకం ఏర్పడుతుంది. దీని కారణంగా గుండె కండరాలకు రక్త ప్రసరణ తగ్గుతుంది.

45 కంటే తక్కువ వయస్సు ఉన్న పురుషులు, 55 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న స్త్రీలలో కరోనరీ ధమనుల సంకుచితం వల్ల ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ వస్తుంది.

**అధ్యయనం ఏమి చెబుతోంది?** కొన్ని రకాల ధాన్యాలు మన గుండె పై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని, మరి కొన్ని గుండె ఆరోగ్యానికి మేలు చేస్తున్నాయని మన ఆహార అలవాట్లపై ఆ అధ్యయనం నిర్వహించారు. శుద్ధి చేసిన ధాన్యాలు గుండె ధమనులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఈ పరిశోధనలో స్పష్టమైంది. అదే సమయంలో, తృణధాన్యాలు CAD ప్రమాదాన్ని తగ్గిస్తాయని తేలింది. ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ పేషెంట్స్, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు నింపిన ప్రశ్నాపత్రం ఆధారంగా ఇది తేల్చారు. శుద్ధి చేసిన ధాన్యాలు, అధిక మొత్తంలో చక్కెర, నూనె తీసుకుంటే ఆరోగ్యానికి హాని కలుగుతుందని ఇస్ఫాహాన్ యూనివర్శిటీ ఆఫ్ మెడికల్ సైన్స్ పరిశోధకుడు మహ్మద్ అమీన్ ఖాజావి గస్కరీ వివరించారు.

**ఈ ఆహారం మీ గుండెకు శత్రువు** శుద్ధి చేసిన ధాన్యాలు, శుద్ధి చేసిన పిండి పదార్థాలు, చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలు గుండె ఆరోగ్యానికి మంచిది కాదు. ఈ లిస్ట్‌లో వైట్ రైస్, వైట్ బ్రెడ్, మైదా, పాస్తా, నూడుల్స్, బంగాళాదుంప చిప్స్ ఉన్నాయి. మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవాలంటే స్వీట్స్, బేగెల్స్, కేకులు, వాఫ్ఫల్స్, పేస్ట్రీలకు దూరంగా ఉండాలి. స్మూతీస్, ఫ్లేవర్డ్ యోగర్ట్, స్పోర్ట్స్ డ్రింక్స్ తక్కువగా తీసుకోవాలి.

**ఇవీ ప్రమాదకరమే** స్మోకింగ్, హైపర్‌టెన్షన్, అధిక కొలెస్ట్రాల్, డయాబెటిస్ కారణంగానూ PCAD, CAD వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

**ఈ ఆహారం మంచిది** శుద్ధి చేసిన ఆహార పదార్థాలు తీసుకుంటే.. చిన్నవయస్సులోనే గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. మీ డైట్‌లో తృణధాన్యాలు చేర్చుకుంటే గుండెను రక్షించుకోవచ్చు. మీ ఆహారంలో బ్రౌన్ రైస్, వోట్స్, బార్లీ, మొక్కజొన్న వంటి ధాన్యాలు చేర్చుకుంటే మంచిది.

# ముఖంలో సన్నని చర్మ రంధ్రాలు

ప్రతి ఒక్కరూ మృదువైన, మరియు మెరిసే ఛాయను కోరుకుంటారు. అయితే ముఖంపై పెద్ద రంధ్రాలు ఉండటం వల్ల ఎవరికైనా అందం దెబ్బతింటుంది. ఇది చర్మం యొక్క ఆకృతిని మారుస్తుంది. జన్యుపరమైన కారకాలు, కొల్లాజెన్ లేకపోవడం మరియు అధిక సూర్యరశ్మి కారణంగా మీ ముఖంపై పల్లములు ఏర్పడవచ్చు. ఇటువంటి పెద్ద రంధ్రాలు చాలా సాధారణ చర్మ సమస్య.

ఇది ఎక్కువగా జిడ్డు చర్మం ఉన్నవారిలో కనిపిస్తుంది. అధిక సెబమ్, మురికి మరియు బ్యాక్టీరియా చర్మంపై పేరుకుపోవడం వల్ల ముఖ రంధ్రాలు పెద్దవిగా కనిపిస్తాయి. ఈ సమస్యను ఎదుర్కోవడంలో మీకు సహాయపడే అనేక ఉత్పత్తులు మార్కెట్లో ఉన్నప్పటికీ, ఇంటి నివారణలను ఉపయోగించి మీ చర్మాన్ని క్లియర్ చేయడం సాధ్యపడుతుంది. మీ ముఖంపై ఉన్న చర్మాన్ని తొలగించడంలో మీకు సహాయపడే కొన్ని ఇంటి నివారణలు ఇక్కడ ఉన్నాయి.

**టమోటా** : టొమాటోలను గుజ్జులా చేసుకోవాలి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. చర్మ రంధ్రాల ను తగ్గించడానికి మీ ముఖాన్ని గోరువెచ్చని నీటితో తర్వాత చల్లటి నీటితో కడగాలి. మీరు జిడ్డుగల చర్మం కలిగి ఉంటే టొమాటో గుజ్జులో ఓట్స్ జోడించండి. మీ చర్మం పొడిగా ఉంటే, చర్మాన్ని తేమగా మార్చడానికి మీరు పెరుగును జోడించవచ్చు.

**నిమ్మకాయ** : ప్రతి రోజు రాత్రి పడుకునే ముందు అర నిమ్మకాయ రసాన్ని తీసుకుని కాటన్ క్లాత్‌తో ముఖానికి పట్టించాలి. ఈ సహజ మార్గం మీ చర్మ రంధ్రాలను అన్‌క్లాగ్ చేస్తుంది మరియు మచ్చలను తేలిక చేస్తుంది. మీకు సెన్సిటివ్ స్కిన్ ఉంటే నిమ్మరసాన్ని నీటిలో కలిపి అప్లై చేయండి.

**ఓట్స్ మరియు చిక్‌పీస్**: చర్మానికి మంచి టోనింగ్ పదార్థాలు. వీటికి కొద్దిగా నిమ్మరసం, రోజ్ వాటర్ మరియు పెరుగు వేసి, ఈ పేస్ట్‌ను చర్మంపై రాయండి. ఈ ప్యాక్ ఆరిపోయాక కడగాలి. ఇది రంధ్రాలను టోన్ చేస్తుంది మరియు పిట్టింగ్ తగ్గిస్తుంది.

**గుడ్డు పచ్చసొన** : గుడ్డులోని పచ్చసొనను కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి చర్మంపై అప్లై చేయడం వల్ల చర్మపు రంగు మెరుగు పడుతుంది మరియు రంధ్రాల సైజు తగ్గుతుంది. గుడ్డు పచ్చసొనను ఉపయోగించడం ద్వారా మీరు మీ ముఖంపై పల్లాలను తగ్గించుకోవచ్చు.

**పాల ఐస్ క్యూబ్**: మీరు కొంచెం పాలు తీసుకొని ఐస్ క్యూబ్స్ తయారు చేసి మీ ముఖం మీద 2 నిమిషాలు మసాజ్ చేయండి. పాలలో ఉండే లాక్టిక్ యాసిడ్ చర్మ రంధ్రాలను తగ్గించి, చర్మాన్ని కాంతి వంతంగా మారుస్తుంది.



**తేనె**: చర్మ రంధ్రాలను అన్‌క్లాక్ చేయడానికి మరియు చర్మం జిడ్డును తగ్గించడానికి తేనె మంచిది. దీన్ని ఏదైనా ఫేస్‌మాస్క్‌తో అప్లై చేయవచ్చు లేదా కొద్దిగా నిమ్మరసంతో నేరుగా చర్మంపై అప్లై చేయవచ్చు. దీన్ని మీ ముఖంపై మసాజ్ చేసి కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచండి. మీ ముఖాన్ని గోరువెచ్చని నీటితో కడగాలి.

**ఎక్స్ఫోలియేషన్** : ముఖంపై పెద్ద రంధ్రాలను తగ్గించడానికి ఎక్స్‌ఫోలియేషన్ మరొక మార్గం. ధూళి, అదనపు నూనె మరియు చనిపోయిన చర్మ కణాలు రంధ్రాల చుట్టూ నిర్మించబడతాయి మరియు అవి నిజంగా ఉన్నదాని కంటే పెద్దవిగా కనిపిస్తాయి. ఎక్స్‌ఫోలియేషన్ ఈ పెద్ద రంధ్రాలను నిర్వహించడానికి సహాయపడుతుంది.

**ఆపిల్ సైడర్ వెనిగర్** : యాపిల్ సైడర్ వెనిగర్ ప్రకృతి స్కిన్ టోనర్. యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ మైక్రోబయల్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది, ఇది మొటిమలను నివారించడంలో సహాయపడుతుంది. ఇది చర్మం యొక్క pH సమతుల్యతను పునరుద్ధరిస్తుంది, పెద్ద రంధ్రాలను తగ్గిస్తుంది మరియు చర్మాన్ని బిగుతుగా చేస్తుంది. ఒక టీస్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్‌ను రెండు టీస్పూన్ల నీటిలో కలపండి. కాటన్ క్లాత్‌ని ముంచి మీ ముఖంపై అప్లై చేయండి. కడిగే ముందు ఐదు నుండి పది నిమిషాలు అలాగే ఉంచండి. అప్పుడు ఎప్పటిలాగే చర్మాన్ని తేమగా చేయండి.

**షుగర్ స్క్రబ్** : చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడంలో మరియు రంధ్రాల నుండి అదనపు నూనె మరియు చెత్తను తొలగించడంలో చక్కెర బాగా పనిచేస్తుంది. చక్కెర స్క్రబ్‌ని ఉపయోగించడం వల్ల మీ చర్మ రంధ్రాల పరిమాణాన్ని తగ్గించవచ్చు. నిమ్మకాయను సగానికి కోసి ఒక ముక్క తీసుకుని అందులో చక్కెర వేయాలి. దీన్ని మీ ముఖంపై అప్లై చేయండి. దీన్ని చర్మంపై 15 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై నీటితో శుభ్రం చేసుకోండి. మీకు కావాలంటే ఈ స్క్రబ్‌కి కొంచెం ఆలివ్ ఆయిల్ కూడా జోడించవచ్చు.

వంట సోడా, బేకింగ్ సోడా మీ చర్మంపై చక్కెర మాదిరిగానే ప్రభావం చూపుతుంది. ఇది చర్మం యొక్క pH స్థాయిని సమతుల్యం చేయడంలో కూడా సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మరియు యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలు మరియు మొటిమలను తగ్గించడంలో సహాయపడతాయి. రెండు టేబుల్ స్పూన్ల గోరువెచ్చని నీటిలో రెండు టేబుల్ స్పూన్ల బేకింగ్ సోడా వేసి, ఆ మిశ్రమాన్ని వృత్తాకారంలో మసాజ్ చేయడం ద్వారా మీ ముఖంపై అప్లై చేయండి. ఐదు నిమిషాల పాటు అలాగే ఉంచి తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఉత్తమ ఫలితాల కోసం వారానికి కనీసం మూడు నుండి నాలుగు సార్లు ఇలా చేయండి.

**ముల్తానీ మిట్టి** : ముల్తానీ మిట్టి జిడ్డు చర్మానికి ఇంటి నివారణగా బాగా ప్రాచుర్యం పొందింది. ఇది చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది మరియు అదనపు నూనెను సులభంగా గ్రహిస్తుంది. ఒక టీస్పూన్ రోజ్ వాటర్‌తో ముల్తానీ మిట్టిని మిక్స్ చేసి, ఈ పేస్ట్‌ను మీ ముఖానికి సమానంగా అప్లై చేయండి. పూర్తిగా పొడిగా ఉండనివ్వండి. వృత్తాకార కదలికలో నీటితో మీ ముఖాన్ని స్క్రబ్ చేయండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రంగా కడుక్కోవాలి.

**ఇతర మార్గాలు** : ఎల్లప్పుడూ ఆయిల్ బేస్డ్ స్కిన్ కేర్ ప్రొడక్ట్ బదులు వాటర్ బేస్ స్కిన్ కేర్ ప్రొడక్ట్ వాడండి. స్కిన్ పిట్‌లను మూసివేయడానికి కోల్డ్ కంప్రెస్‌లు మరియు ఐస్ ప్యాక్‌లు అనువైనవి. తగినంత నీరు త్రాగండి మరియు మీ ఆహారంలో ఫైబర్ పుష్కలంగా చేర్చండి. ఎల్లప్పుడూ సన్‌స్క్రీన్‌ని అప్లై చేయండి. సూర్యరశ్మికి ఎక్కువగా బహిర్గతం అవ్వడం వల్ల ముఖ రంధ్రాలు విస్తరిస్తాయి.

# డయాబెటిస్‌కు ఆయుర్వేద పరిష్కారం



జీవనశైలిలో మార్పులు, చెడు ఆహార అలవాట్లు, ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం, నిద్రలేమి కారణంగా దీర్ఘకాలిక వ్యాధులు ఎక్కువవుతున్నాయి. వాటిలో డాయాబెటిస్ ఒకటి. షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ ఉంచుకోకపోతే గుండె సమస్యలు, హైపర్‌టెన్షన్, కిడ్నీ సమస్యలు, కంటి ప్రాబ్లమ్స్, నాడీ వ్యవస్థలో లోపం వంటి తీవ్ర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. డయాబెటిస్‌ను నియంత్రిచడానికి కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ శాస్త్రవేత్తలు 'BGR-34' అనే ఆయుర్వేద ఔషధం కనుగొన్నారు. దీర్ఘకాలికంగా డయాబెటిస్‌తో బాధపడేవారికి, అధిక బరువు సమస్య ఉన్నవారికి ఈ మెడిసిన్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్యుల బృందం వెల్లడించింది. ఈ ఔషధం జీవక్రియను మెరుగుపరచి అధిక బరువు సమస్యను దూరం చేస్తుందని స్పష్టం చేశారు.

దీనికి మూడేళ్ల సమయం పట్టిందని బృందం వెల్లడించింది. కేవలం BGR-34 మెడిసిన్ వాడితే ప్రభావవంతంగా పనిచేస్తుందా? వేరే అలోపతీ మెడిసిన్స్ కాంబినేషన్‌లోనూ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందా? దాని ప్రభావం ఏ మేరకు ఉంది? అనే అంశాలపై ఈ పరిశోధన జరిగింది. ఈ అధ్యయనం రిజల్ట్స్ చాలా ఆశ్చర్యంగా ఉన్నాయని పరిశోధకులు వెల్లడించారు. కేవలం శరీర బరువు తగ్గించడమే కాకుండా, హార్మోనల్ ప్రొఫైల్‌ను మాడ్యూలేట్ చేసి ఫాస్టింగ్ బ్లడ్ షుగర్‌ను తగ్గించడంలో ప్రభావవంతంగా పని చేస్తుందని గుర్తించారు.

**ట్రైగ్లిజరైడ్ స్థాయిని కూడా తగ్గిస్తుంది** : ఈ ఔషధం హార్మోన్ల ప్రొఫైల్, లిపిడ్ ప్రొఫైల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిని కూడా నియంత్రిస్తుందని అధ్యయనంలో గుర్తించారు. లెప్టిన్ మార్క్‌ను కూడా తగ్గిస్తుంది. ట్రైగ్లిజరైడ్, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే ఆరోగ్యానికి మంచిది కాదు. కంట్రోల్ లిపిడ్ ప్రొఫైల్ గుండె జబ్బులను దూరంగా ఉంచుతుంది. అయితే హార్మోన్ల ప్రొఫైల్‌లో ఆటంకాలు నిద్రకు అంతరాయం కలిగిస్తాయి.

**మూడు నెలల్లో కంట్రోల్‌లో ఉంటుంది**: మూడు నెలల్లో రక్తం లో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని గుర్తించింది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు డయాబెటిస్ లక్షణాలతో పోరాడతాయని స్పష్టం చేసింది.

**ఏ మూలికలతో తయారు చేశారు:**

BGR-34 ఆయుర్వేద ఔషధం తయారు చేయడానికి అనేక మూలికలను వినియోగించారు. దీని తయారీలో తిప్పతీగ, విజయ్‌సర్, ధరుహరిదా, మంజిష్ట వంటి మూలికలు వాడారు.

# రాత్రుళ్లు చపాతీలు తింటున్నారా?



బరువును నియంత్రణలో ఉంచేందుకు, బాడీని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఇటీవల చాలామంది రాత్రివేళల్లో వైట్ రైస్‌కు బదులుగా చపాతీలు తింటుంటారు. అయితే బరువును కంట్రోల్‌లో పెట్టుకునేందుకు ఇలా ఉన్న ఫళంగా రాత్రి వేళల్లో వైట్ రైస్ మానేయడం మంచిది కాదని డాక్టర్లు అంటున్నారు. డైట్‌లో భాగంగా ఒక పూట మొత్తంగా రైస్ మానేయడం కంటే అన్నం తక్కువ తీసుకుని ఆ స్థానంలో చపాతీలు తినాలని సూచన.

ఇదిలా ఉంటే రాత్రుళ్లు వేడివేడిగా చపాతీలు చేసుకుని తినడం కంటే నిల్వ ఉన్న చపాతీలు తింటే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాగే అప్పటికప్పుడు చేసిన చపాతీల్లో నూనె కంటెంట్ తక్కువగా ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణంగా ఎక్కువ సేపు నిల్వ ఉండే ఆహార పదార్థాలలో పోషకాలు అంతమైపోతాయి.

అయితే చపాతీలు, రోటీలు ఎంత ఎక్కువ సేపు నిల్వ ఉంటే ఆరోగ్యానికి అంత మంచిదని డాక్టర్లు తెలిపారు. అందుకే రాత్రిపూట నిల్వ ఉంచిన చపాతీలు తినాలని అలా తినడం వల్ల బ్లడ్ ప్రెషర్, అల్సర్స్, గ్యాస్ వంటి కడుపు సంబంధిత రోగాలు దరికి చేరవని వైద్య నిపుణులు అంటున్నారు. మరోవైపు రక్త హీనతతో బాధపడుతున్న వారికి కూడా చపాతీలు తినడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందట.

# రోజూ మొబైల్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా?

ఈ మధ్యకాలంలో ఫేస్‌బుక్‌లో ఒక పోస్ట్ వైరల్ అవుతోంది. రోజు సెల్‌ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వచ్చే రిస్క్ 40 పెరుగుతుందని ఓ పోస్ట్ పెట్టారు. యాంటీ - రేడియేషన్ గ్యాడ్జెట్స్ అమ్మే ఈఎంఎఫ్ ప్రొటెక్షన్ సంస్థ ఈ పోస్ట్ క్రియేట్ చేసింది. ఆ పోస్ట్‌ను సమర్థిస్తూ. ఫేస్‌బుక్‌లో మరికొన్ని పోస్టులు కూడా పెడుతున్నారు. అసులు ఈ పోస్ట్‌లో ఎంత నిజం ఉంది. ఫోన్లు వాడితే నిజంగా బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అనే విషయాన్ని ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**బ్రెయిన్ ట్యూమర్ అంటే ఏమిటి?**

ట్యూమర్ అంటే నియంత్రణ లేకుండా, అసాధారణంగా కణాలు పెరిగిపోవటం. ఇవన్నీ ఒక ముద్దలా తయారవుతుతాయి. సాధారణంగా మన శరీరంలో కణాలు ఒక దశకు వచ్చాక చనిపోతాయి. వీటిని భర్తీ చేయడానికి, కొత్త కణాలు పుడతాయి. కొన్నిసార్లు ఈ ప్రక్రియ దెబ్బతింటుంది. పాత, దెబ్బతిన్న సెల్స్ మరణించకపోయినా వాటి స్థానంలో కొత్త కణాలు పుట్టుకొస్తుంటాయి. ఇవే ఒకదగ్గర పోగుపడుతూ చివరికి ట్యూమర్‌లా మారతాయి. బ్రెయిన్‌లోనూ ట్యూమర్ రావచ్చు. దీన్నే బ్రెయిన్ ట్యూమర్ అంటారు. మెదడు కణితులు అక్కడే పుట్టుకురావొచ్చు (ప్రైమరీ). కొన్ని కణితులు ఇతర అవయవాల నుంచి వచ్చి మెదడులో ప్రవేశించవచ్చు (సెకండరీ). వీటినే బ్రెయిన్ మెటాస్టాటిస్ ట్యూమర్లనీ అంటారు. బ్రెయిన్ ట్యూమర్ ఉంటే తలనొప్పితో పాటు వాంతులూ వస్తాయి. వికారం అధికంగా ఉంటుంది. ఫిట్స్, కాళ్లు, చేతులు బలహీనంగా ఉండటం, చూపు మందగించడంతో పాటు వినికిడి సమస్య కూడా ఏర్పడుతుంది.



**సెల్ ఫోన్ రేడియేషన్, బ్రెయిన్ ట్యూమర్‌కు లింక్ ఉందా?**

దీనికి కచ్చితమైన ఆధారాలు లేవు. సెల్‌ఫోన్ రేడియేషన్ బహుశా క్యాన్సర్ కారకం అని 2011లో ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ వెల్లడించింది. బ్రెయిన్ క్యాన్సర్, సెల్ ఫోన్ వాడకంపై పరిశోధనలు చేయడానికి ఎన్నో సవాళ్లు ఉన్నాయని వర్కింగ్ గ్రూప్ శాస్త్రవేత్తలూ అంటున్నారు. సెల్ ఫోన్ వాడకం, బ్రెయిన్ ట్యూమర్ మధ్య సంబంధం ఉందా, లేదా అనే విషయాన్ని తెలుసుకోవడానికి ఎన్నో అధ్యయనాలు జరిగాయి. వీటిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది డానిష్ రీసెర్చ్, కోహెూర్ట్ స్టడీ, మిలియన్ ఉమెన్స్ స్టడీ, ఇంటర్‌ఫోన్ స్టడీస్ గురించి. ఈ అధ్యయనాలలో సెల్ ఫోన్ రేడియేషన్ బ్రెయిన్ ట్యూమర్‌కు కారణం అవుతాయని ఎలాంటి ఆధారాలు చూపలేకపోయాయి.

సెల్ ఫోన్ రేడియేషన్ మన ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఎలాంటి ఆధారాలు చూపలేదు. కొత్తగా గుర్తించిన ఆరోగ్య ప్రమాదాలపై యూరోపియన్ కమీషన్ 2015 నియమించిన శాస్త్రీయ కమిటీ కూడా రేడియోఫ్రీక్వెన్సీ ఎలక్ట్రోమాగ్నెటిక్ రేడియేషన్‌కు ఎఫెక్ట్ అయితే బ్రెయిన్ ట్యూమర్ రిస్క్ పెరగదని స్పష్టం చేసింది. సెల్‌ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ రిస్క్ పెరుగుతుందని ఎలాంటి ఆధారాలు లేవని వెల్లడిస్తున్నారు.

# ఎలా తింటున్నామన్నదే ముఖ్యం



బరువు పెరగడం వల్ల ఇబ్బంది పడే వారు ప్రతి ఒక్క గింజను లెక్కించి తింటారు. ప్రజలు బరువు తగ్గడం పట్ల చాలా నిమగ్నమై ఉంటారు. వారు ప్రతి ఒక్క బైట్‌లోని క్యాలరీల సంఖ్యను లెక్కిస్తూనే ఉంటారు. ఆహారంలో తక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల బరువు తగ్గడం ప్రభావవంతంగా ఉంటుందనేది నిజం, కానీ మీరు తినడం, త్రాగడం మానేయాలని దీని అర్థం కాదు. పోషకాహార నిపుణుడు భక్తి కపూర్ ఇన్‌స్టాగ్రామ్‌లో బరువు పెరగడానికి కేలరీలు కారణమని రాశారు. తక్కువ కేలరీల తీసుకోవడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, వివిధ ఆహారాల వినియోగం ఆకలి, హార్మోన్లపై వేర్వేరు ప్రభావాలను కలిగి ఉంటుంది. అన్ని ఆహారాలలో ఒకే కేలరీలు ఉండవు. నిజం చెప్పాలంటే మీరు కూడా కేలరీలను లెక్కించే బదులు, బరువు తగ్గడానికి కొన్ని ప్రత్యేక పద్ధతులను అనుసరించవచ్చు.

కేలరీలను లెక్కించకుండా కొన్ని సులభమైన పద్ధతులను అనుసరించడం ద్వారా మీరు బరువును తగ్గించుకోవచ్చు. ఈ పద్ధతులు హార్మోన్లను ఆప్టిమైజ్ చేస్తాయి, ఆకలిని అణచి వేస్తాయి. జీవక్రియను పెంచుతాయి. నిపుణులు మీరు మీ కేలరీలను పిచ్చిగా పర్యవేక్షించాల్సిన అవసరం లేని మూడు మార్గాలను సూచిస్తున్నారు.

**ప్లేట్‌ను ఇలా సిద్ధం చేయండి:** మీరు బరువును నియంత్రించాలనుకుంటే, ప్లేట్‌లో పూర్తి పోషకాలను చేర్చుకోండి. ప్లేట్‌లో ఒక సర్వింగ్ ప్రొటీన్, ఒక సర్వింగ్ పిండి పదార్థాలు, ఒక సర్వింగ్ కూరగాయలు, తక్కువ ఫ్యాట్ ఉన్న ఆహారంను సిద్ధం చేసుకోండి. ప్లేట్‌లో ఈ పోషకాలన్నీ తింటూ మంచి ఆహారం తీసుకుంటే మీ బరువు అదుపులో ఉంటుంది.

**నెమ్మదిగా తినండి: కడుపు నిండిన వెంటనే ఆపివేయండి:** నిపుణుల అభిప్రాయం ప్రకారం, బరువు తగ్గాలనుకునే వారు ఆహారాన్ని కనీసం 10 సార్లు నమిలి తినాలి. ప్లేట్ నిండుగా ఉంది కాబట్టి మీరు తినాలి అని ఆలోచించడం మానేయండి. కడుపు నిండిన తర్వాత కూడా ఎక్కువ తింటే స్థూలకాయం పెరుగుతుంది.

**సాధారణ మార్పులు చేయండి, బరువు నియంత్రణలో ఉంటుంది:** మీ ఆహారంలో కొన్ని సాధారణ మార్పులు చేయడం ద్వారా, మీరు మీ బరువును సులభంగా నియంత్రించ వచ్చు. నిపుణులు సాధారణంగా తీసుకునే కొన్ని ఆహారాలను తక్కువ కేలరీల ఆహారాలుగా మార్చాలని సూచిస్తున్నారు. మీరు చిన్న సేర్విన్స్లో ఆహారాన్ని తీసుకుంటారు.

శ్లోకం: అంబా రౌద్రిణి భద్రకాళీ బగలా జ్వాలాముఖీ వైష్ణవీ, బ్రహ్మాణీ త్రిపురాంతకీ సురసుతా దేదీప్యమానోజ్జ్వలా,



చాముండా శ్రితరక్ష పోషజననీ దాక్షాయణీ పల్లవీ చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ.

శ్రీరాజరాజేశ్వరి దేవిగా అలంకరిస్తారు. నైవేద్యంగా సేమ్యా పాయసం, కొబ్బరి పాయసం, కొబ్బరన్నం, పరమాన్నం సమర్పిస్తారు.

# 22వ వార్డులో అన్నసమారాధన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22వ వార్డులో దేవీ నవరాత్రుల సందర్భంగా శ్రీ కనకదుర్గ ఆటో స్టాండ్ మంగాపురం కాలనీ వారి ఆధ్వర్యంలో అతి భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క అన్న సమారాధనకు ఎం.వి.వి సత్యనారాయణ విశాఖ పార్లమెంట్ సభ్యులు & విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త 20 రైస్ బ్యాగులు ధన సాయం చేయడం జరిగింది యొక్క కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పీతల గోవింద్ 22వ వార్డు ఇంచార్జ్ & డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ భక్తులకు ప్రసాదం వడ్డించడం జరిగింది.

# బొగ్గు లారీ ప్రమాదంలో 32 గొర్రెలు మృతి



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున బొగ్గు లారీ ప్రమాదంలో 32 గొర్రెలు మృతి చెందాయని, గొర్రెల కాపరులకు న్యాయం చేయాలని, బొగ్గు లారీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో గొర్రెల కాపర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ బొగ్గు లారీలు అధిక వేగంతో ప్రయాణించడం ఇప్పటికే అనేక ప్రమాదాలు పలుచోట్ల మండలంలో బొగులారీల వల్ల చోటుచేసుకున్నాయని, మరోసారి ఈ భారీ ప్రమాదం మూగజీవుల ప్రాణాలను బలి తీసుకుంది. వెంటనే బొగ్గు లారీ యాజమాన్యంపై చర్య తీసుకోవాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. గొర్రెల్ని గుద్ది వేయడమే కాకుండా అడ్డుకున్న గొర్ల కాపరులను కూడా లెక్క చేయకుండా తప్పించుకొని వెళ్లిపోవడం విచారకరమన్నారు. వెంటనే గొర్రెల కాపర్లకి న్యాయం చేయడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



ఏపీ హేట్స్ జగన్" పుస్తకాన్ని ఆవిష్కరించిన టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు మరియు టిడిపి నేతలు - ఎన్టీఆర్ భవన్ మంగళగిరి

# కళాభారతిలో గీతం ఉచిత వైద్య శిబిరం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గీతం హాస్పటల్ వారి సహకారంతో 23వ వార్డు ప్రజలకు మంగాపురం కోలనీ కళాభారతి ఆడిటోరియం వద్ద ఉచితంగా వైద్య సేవలు అందించడం జరిగింది. దీనికి. ముఖ్య అతిథులుగా విశాఖ పార్లమెంట్ ఇన్చార్జి శ్రీ భరత్ మరియు విశాఖ జిల్లా తూర్పు నియోజక వర్గం శాసన సభ్యులు శ్రీ వెలగపూడి రామ కృష్ణ బాబు వచ్చి, దగ్గిర ఉండి ప్రజలందరికీ వైద్య పరీక్షలు చేయించారు. ఎటువంటి ఆపరేషన్లు అయినా ఉచితంగా చేయడం జరుగుతుందని తెలియ జేసారు.

# వైసీపీ నుంచి టీడీపీకు వలసలు





నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ కొప్పిశెట్టి వెంకటేష్ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు పాయకరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు శ్రీమతి వంగలపూడి అనితమ్మ గారి సారథ్యంలో వైస్సార్సీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన నక్కపల్లి చిలువూరి రామ సూర్యనారాయణరాజు (పెంకుల రాజు, ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన మాజీ చైర్మన్), వెదుళ్ళపాలెం మాజీ సర్పంచ్ వెదుళ్ళ పాపారావు,వైస్ సర్పంచ్ దేశెట్టి భాస్కర రావు, వెదుళ్ళబాబురావు (వార్డు మెంబర్), న్యాయంపూడి గ్రామం నుంచి నాగనబోయిన సంజీవరావు, నాగనబోయిన నాగేశ్వరరావు, మరియు రెడ్డి రమణ తెలుగుదేశం పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది ఈ సందర్భంగా రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో .కొప్పిశెట్టి కొండబాబు, కురందాసు నూకరాజు, గింజాల లక్ష్మణరావు, లాలం కాసినాయుడు, వినోద్ రాజు, పేదిరెడ్డి చిట్టిబాబు, జానకి శ్రీను, అబద్దం, వైబోయిన రమణ, కొప్పిశెట్టి బుజ్జి, తదితర నాయకులు మాట్లాడుతూ ప్రతిఒక్కరిని కలుపుకొని పార్టీని అధికారంలోకి తీసుకురావాలని తెలియజేసారు.

# స్వాత్ భారత్ అభియాన్: బీచ్ క్లీన్ అప్ క్యాంపెయిన్




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రయత్నానికి కొనసాగింపుగా, కన్సర్న్ ఛారిటబుల్ ట్రస్ట్ బీచ్ క్లీన్ అప్ ప్రచారాన్ని నిర్వహించింది. శుక్రవారం ఉదయం 6 గంటల నుండి 8.30 గంటల వరకు పెద్ద జాలరిపేటలో దాదాపు 100 మంది ఇంజినీర్ల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. GVP కళాశాల నుండి విద్యార్థులు. "యునైటెడ్ గాయత్రి యూత్" బ్యానర్ క్రింద. పాల్గొన్న వారందరికీ కలెక్షన్ బ్యాగులు, మాస్క్, గ్లౌజులు, టీ షర్టులు మరియు క్యాప్ అందించారు. దాదాపు 1 కి.మీ బీచ్ ప్రాంతాన్ని శుభ్రంచేసి, సంచులను జివిఎంసి వ్యర్థాలను పికప్ ట్రక్ ద్వారా సేకరించారు. కాన్సర్న్ ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పి కె జోస్, సామాజిక ఉద్దేశ్యం కోసం విద్యార్థులు చూపుతున్న ప్రశంస నీయమైన ఉత్సాహాన్ని అభినందించారు.

వారు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడానికి తమ ఆసక్తిని వ్యక్తం చేశారు మరియు డాక్టర్ జోస్ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు.

# 10వ వార్డులో మహా అన్నదాన కార్యక్రమం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలోగల జీవీఎంసీ పదో వార్డు డైరీ ఫామ్ వద్ద ఎస్‌విఆర్ వారి ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విశాఖ తూర్పు నియోజకవర్గ వైకాపా నాయకులు అక్కరమాని వెంకట్రావు మరియు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వైద నారాయణరావు రాష్ట్ర అదనపు కార్యదర్శి చిర్ర రాజ్ కుమార్, రాష్ట్ర ఈత కార్పొరేషన్ డైరెక్టర్ పోలవరపు అప్పారావు గ్రంథం సతీష్, తులసి, తదితరులు హాజరయ్యారు.



# వివిధ కార్యక్రమాలలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బురుజుపేటలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని ఈరోజు ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ దర్శించుకున్నారు. అమ్మవారి అంతరాలయంలో సరస్వతీ రూప అలంకరణలో కొలువు తీరిన అమ్మవారికి ప్రత్యేక పూజా నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలో వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదములును ఆలయ కార్యనిర్వహణ అధికారి అందించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సింహచలం, ఆలయ బోర్డ్ సభ్యులు రాధ, సుబ్రమణ్యం, ధన లత, వైసీపీ యువనేతలు సునీల్, శైలేష్ పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవముల సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ఇసుకతోటలో దేవి బాయ్స్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నసమారాధన కౌంటర్‌ను ప్రారంభించి, భక్తులకు కాసేపు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. కార్యక్రమంలో వైసీపీ నేత, ఎపిఐఐసి డైరెక్టర్ మొల్లి అప్పారావు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవములు సంధర్బంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ భీమిలి నియోజకవర్గ పరిధిలో గల లోడగలవాని పాలెంలో మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నసమారాధన కౌంటర్‌ను ప్రారంభించి, భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహణ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం తమ ఛాంబర్లో ఉద్యోగుల సమస్యలపై ఉద్యోగుల గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించి వారి నుంచి డిఆర్ఓ అర్జీలు స్వీకరించారు. ఉద్యోగుల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఉద్యోగుల గ్రీవెన్స్ డే కు 12 వినతులు అందాయి.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో ఉన్నవారికి సజ్జల సజెషన్స్



విశాఖ సమాచారమ్ ప్రత్యేక ప్రతినిధి

రాజకీయాల్లో కీలక స్థానాల్లో ఉన్న వారు ఆచితూచి మాట్లాడాలి. లేకపోతే అడ్డంగా బుక్కయిపోతారు. గతానుభవాలు గమనంలోకి తీసుకోకుండా, విమర్శిస్తే వెల్లువెత్తేప్రతి విమర్శలకు సిద్ధంగా ఉండాల్సిందే. ప్రధానంగా నోరు జారితే అంతే సంగతులు. ఇప్పుడు ఏపీ సర్కారీ సలహాదారుడు సజ్జల రామకృష్ణా రెడ్డి పరిస్థితి కూడా, అచ్చం అలాగే కనిపిస్తోంది. టీడీపీ అధినేత-మాజీ సీఎం చంద్రబాబుపై ఆయన చేసిన విమర్శల బాణాలు, రాజమండ్రి వరకూ వెళ్లి అక్కడి నుంచి హైదరాబాద్ చంచల్‌గూడకు అక్కడి నుంచి తాడేపల్లికి తగులుతున్నాయి. అంటే మళ్లీ జగన్ జైలు-బెయిలు వ్యవహారం సజ్జల వ్యాఖ్యల ఫలితంగా మళ్లీ చర్చల్లోకి వచ్చిందన్నమాట.

చంద్రబాబు జైలు కేంద్రంగా హైడ్రామా నడిపిస్తున్నారని, ఖైదీలకు ఏసీలు ఎక్కడైనా ఇస్తారా? అంటూ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి విమర్శలు సంధించారు. ఆయన జైల్లో ఒక కిలో బరువు పెరిగారని చెప్పారు. డాక్టర్లు ఆయనను బాగా చూసుకుంటున్నారని వెల్లడించారు. అంతవరకూ బాగానే ఉంది.

ఆ తర్వాత ఇచ్చిన సలహాలే సోషల్ మీడియాలో బూమెరాంగవుతున్నాయి. స్కిల్ కేసులో నిర్దోషిత్వాన్ని నిరూపించుకో వలసి బాధ్యత చంద్రబాబుదే అని సజ్జల సలహా ఇచ్చారు. తనపై ప్రభుత్వం పెట్టిన కేసులు తప్పని, కోర్టులో నిరూపించుకోవాలని సూచించారు. బెయిల్ పిటిషన్ వేసుకోకుండా క్వాష్ పిటిషన్ ఎందుకు వేశారని ప్రశ్నించారు. ఇక ప్రధానంగా చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని నమ్మిన తర్వాతనే, కోర్టు ఆయనను రిమాండుకు పంపించిందని సజ్జల వ్యాఖ్యానించారు.

చంద్రబాబుకు సజ్జల సలహా ఇచ్చిన తర్వాత సజ్జలపై సోషల్ మీడియాలో విమర్శల వాన మొదలయింది. సజ్జల కవి హృదయం ప్రకారం సీఎం జగన్ కూడా కోర్టులో తన నిర్దోషిత్వం నిరూపించుకోకుండా, బెయిల్‌పై ఎందుకు బయటకు వచ్చారంటూ నెటిజన్లు ప్రశ్నాస్త్రాలు సంధిస్తున్నారు. జగన్ కూడా తన నిర్దోషిత్వం నిరూపించుకునేందుకు జైల్లోనే ఉండకుండా, పదేళ్లుగా బెయిల్‌పైనే ఎందుకు తిరుగుతున్నారని సోషల్‌మీడియా సైనికులు నిలదీస్తున్నారు.

చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని జడ్జి నమ్మినందుకే, ఆయనకు రిమాండ్ విధించారన్న సజ్జల మాటలు నిజమైతే జగన్ కూడా అవినీతికి పాల్పడ్డారని కోర్టు నమ్మినందుకే, ఆయనను 16 నెలలపాటు రిమాండ్‌లో ఉంచిందని అనుకోవాలా? అని లాజిక్కు పాయింట్లు లేవనెత్తుతున్నారు. సజ్జలన్న మాటల ప్రకారమే జగనన్న ఎలాంటి అవినీతి చేయకపోతే, అన్న 16 నెలలు జైల్లో ఎందుకుంటారు? నిజంగా జగన్ ఎలాంటి తప్పు చేయకపోతే తప్పుడు కేసులని కొన్ని, మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ అని మరికొన్ని, మిస్టేక్ ఆఫ్‌లా, ఆధారాలు లేవని ఇంకొన్ని మొత్తం 11 కేసులు విచారణ లేకుండానే ప్రభుత్వం ద్వారా ఎలా ఎత్తివేశారని నిలదీస్తున్నారు.

జగన్‌పై 38 కేసులుంటే దానిపై కోర్టులో 54 డిశ్చార్జి పిటిషన్లు వేశారు. 158 స్టే పిటిషన్లు వేశారు. మరి సజ్జల చెప్పినట్లు జగన్ కూడా నిర్దోషి అయితే, ఇన్నేసి పిటిషన్లు ఎందుకు వేసినట్లు? జైల్లోనే ఉండి తాను నిర్దోషినని రుజువుచేసుకుని, తుది తీర్పు వచ్చిన తర్వాత పులుకడి గిన ముత్యం మాదిరిగా బయటకు రావచ్చు కదా? ఆ పనిచేయమని సజ్జల ఆయనకు ఎందుకు సలహా ఇవ్వలేదు? అని నెటిజన్లు ప్రశ్నాస్త్రాలు సంధిస్తున్నారు.

సజ్జల మాటల ప్రకారమైతే జగన్ నిజంగా నిర్దోషి అని భావిస్తే, ఏళ్ల తరబడి కోర్టు విచారణలకు ఎందుకు హాజరుకావడం లేదు? సెక్యూరిటీ సాకుతో ఎందుకు కోర్టు హాజరు నుంచి మినహాయింపు తెచ్చుకున్నారు? పోనీ బెజవాడలోనే ఉన్న ఎన్ఐఏ కోర్టు విచారణకు ఎందుకు హాజరుకావడం లేదు? తాను నిర్దోషినైతే కోర్టుకు హాజరవాలి కదా? జగనన్నను విచారణకు హాజరయి బెయిల్ రద్దు చేసుకుని, న్యాయ స్థానాల్లో నిర్దోషిగా రుజువుచేసుకున్న తర్వాతనే బయటకు రావాలని సజ్జలన్న ఎందుకు సలహా ఇవ్వలేకపోతున్నారని, నెటిజన్లు ప్రశ్నలతో వీరవిహారం చేస్తున్నారు. సోషల్‌మీడియాలో, జగన్ కేసులకు సంబంధించిన గ్రాఫిక్స్‌ను కూడా నెటిజన్ల సమాచారం కోసం ఉంచారు.

అయితే మరికొందరు నెటిజన్లు మరో అడుగు ముందుకేసి, సజ్జల సలహాలపై ఎకసెక్కాలాడుతున్నారు. ఇంతకూ కోర్టులో తాను నిర్దోషినని రుజువుచేసుకోవాలన్న సజ్జల సలహా చంద్రబాబుకా? జగనన్నకా? అర్థం కావడం లేదని వెటకారాలాడుతున్నారు.

'ఎందుకంటే జగనన్న కూడా బెయిల్‌పైనే ఉన్నారు కాబట్టి, సజ్జల సలహా జగనన్నకూ వర్తిస్తుంది కదా? సజ్జలన్న మాట ప్రకారమైతే జగనన్న కూడా కోర్టులో తన నిర్దోషిత్వం నిరూపించు కోకుండా, పదేళ్లుగా బెయిల్‌పై బయట ఉండకూడదన్నదే కదా సజ్జలలా పాయింట్?'' అని మెలిక పెడుతున్నారు. అంటే అటు తిరిగి ఇటు తిరిగి సోషల్ మీడియా పనిమంతులు సజ్జల మాటలను డైరెక్టుగా జగనన్నకే చుట్టేశారన్నమాట.

అసలు జగన్ జైలు-బెయిలు వ్యవహారాన్ని ఆ పార్టీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణంరాజు లాంటి కొద్దిమంది తప్ప ఏపీ జనం దాదాపు మర్చిపోయారు. రఘురామకృష్ణంరాజు అప్పట్లో జగన్ బెయిల్‌ను రద్దు చేయాలని కోర్టులో పిటిషన్ వేశారు. ఆ తర్వాతనే రాజును సీఐడీ గుంటూరుకు తీసుకుని 'సగౌరవంగా' సత్కరించింది. అది వేరే విషయం.

నిజానికి జగన్ అక్రమాస్తుల కేసులో జైలుకు వెళ్లారని తెలిసిన తర్వాతనే, జగన్ నాయకత్వంలోని వైసీపీకి 151 సీట్లు కట్టబెట్టారు. మూడు ఎంపీ సీట్లు తప్ప, మిగిలిన లోకసభ సీట్లన్నీ వైసీపీకే అర్పించారు. అంటే జనం జగన్‌పై కేసులను పెద్దగా పట్టించుకోలేదని స్పష్టమవుతుంది.

వాస్తవానికి జగన్ జైలుకు వెళ్లిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనూ జనం ఆయనకు 67 సీట్లు కట్టబెట్టారు. ఆ ఎన్నికల్లో టీడీపీ-వైసీపీకి ఓట్ల తేడా కేవలం ఐదులక్షలే. జగన్ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నరేళ్లలో, ప్రజలు ఆయనపై కేసులున్నాయన్న విషయాన్ని పట్టించుకోవడం మానేశారు.

కానీ ఇప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబుపై సజ్జల చేసిన వ్యాఖ్యలు-ఇచ్చిన సలహాల తర్వాత జగన్ జైలు-బెయిలు కేసుల చర్చ, మళ్లీ తెరపైకి వచ్చినట్టయింది. ఈ చర్చ లాంటి రచ్చ మరెంత కాలం.

## ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో ........!? అవసరం (రాజకీయ పార్టీల చరిత్ర)



మూకల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

అవును! మనదేశంలో జాతీయ పార్టీగా చెప్పుకోదగ్గ పార్టీ ఏదైనా ఉందీ అంటే! అది ఒక్క భారతీయ జనతాపార్టీ మాత్రమే అన్నది సుస్పష్టం.

అటువంటి జాతీయ పార్టీ దేశవ్యాప్తంగా బలంగా ఉన్నప్పుడే దేశానికి రక్షణ. అది ఎలా అన్నది అర్థం చేసుకోవాలంటే మనం ఒక్కసారి మనదేశ చరిత్రలోకి వెళ్ళి చూడాలి.

మనదేశ చరిత్రలో బలమైన పెద్ద రాజ్యాలు ఉన్నంతకాలం దేశం మొత్తం సుభిక్షంగా, సురక్షితంగా ఉంది. ఇలా స్థిరమైన పెద్దరాజ్యాలు ఉంటూ ప్రక్కన చిన్నచిన్న రాజ్యాలు ఉన్నప్పటికీ అవి క్షేమంగా ఉండగలిగాయి.

అటువంటి సమయంలో విదేశీ మూకలు, రాజ్యాలు దేశంపైకి దండెత్తి వచ్చినా భారతదేశాన్ని ఆక్రమించలేక పోయారు.

కానీ! అదే మనదేశంలో పెద్దరాజ్యాలు బలహీనపడి చిన్నచిన్న రాజ్యాలు బలపడిన ప్రతీసారి ఈ దేశంపైకి దండెత్తి వచ్చిన విదేశీరాజులు, దోపిడీదారులు మన దేశాన్ని దోచుకోవడం, ఆక్రమించుకోవడం జరిగింది.

దీనికి కారణం ఏమిటి?

శక్తి, సామర్థ్యాలు లేని చిన్నచిన్న రాజ్యాలు బలపడితే వారికి సరైన వ్యూహాలు, సామర్థ్యాలు లేకపోవడం వల్ల విదేశీ శక్తులను ఎదుర్కోలేకపోయారు.

అదే విధంగా చిన్నచిన్న రాజ్యాలు బలపడినప్పుడు, వారివారి ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తూ, ప్రక్కనున్న తోటి రాజ్యాలను దెబ్బకొట్టడానికి, రాబోయే ప్రమాదాలను ఊహించకుండా, విదేశీ రాజులను ఆశ్రయించి, వారితో చేతులు కలపడం ద్వారా వారికి మనదేశంలోకి ప్రవేశించడానికి అవకాశం కల్పించడం వలన మనం స్వాతంత్ర్యాన్ని కూడా కోల్పోవడం జరిగింది.

ఆ విధంగా భారతదేశంలోని చిన్నచిన్న రాజ్యాలు వారి స్వార్థం, అమాయకత్వం కారణంగానే తురుష్కులు, పఠాన్లు, ఖిల్జీలు, మొఘలులు వంటి ముస్లిం వంశస్తులు, డచ్, పోర్చుగీసు, ఫ్రెంచ్, బ్రిటీషు వంటి క్రైస్తవ దేశాలు మన దేశాన్ని దోచుకోవడం, బానిసలుగా చేసుకొని పరిపాలించడమే కాకుండా మన భారతదేశ సంస్కృతిని, సాంప్రదాయాలను నాశనం చేసి ఈ దేశంలో హిందూ ధర్మంపై దాడిచేసి ఇక్కడి హిందువుల మతం మార్చి వారి మతాలను ఇక్కడి ప్రజలలోకి చొప్పించి దేశాన్ని ముక్కలు చేశారు.

మన భారతదేశంపై దండెత్తిన విదేశీ జాతులలో ముస్లిమ్‌లు మన దేశంలోని కొన్ని ప్రాంతాలను జయించి వారి వారి రాజ్యాలను స్థాపించి, దేవాలయాలను, విద్యాలయాలను ధ్వంసం చేసి వాటి ఆస్తులను దోచుకొని వాటి స్థానంలో మసీదులు నిర్మించి, హిందువుల ధన, మాన, ప్రాణాలను హరిస్తూ వారి మతాన్ని ఈ దేశంలో విస్తరించారు. ఆ దాడులకు భారతజాతి వేయి సంవత్సరాలు ఎదిరించి నిలబడింది.

తర్వాత వచ్చిన బ్రిటీష్‌వాళ్ళు మనదేశాన్ని, ప్రజలను దోచుకోవడమేకాదు, భారతజాతిపై సాంస్కృతిక దాడి చేస్తూ కుట్రపూరితంగా చరిత్రను వక్రీకరించి భారతీయులలో విషబీజాలు నాటారు. ఇప్పుడు ఆ విషబీజాలే మహావృక్షాలై కుటిల, సంకుచిత, స్వార్థపర రాజకీయ నాయకులకు అస్త్రాలుగా మారాయి.

మన భారతదేశ చరిత్రను వక్రీకరించి, ఆంగ్లేయులు విభజించు, పాలించు అనే నీచ సిద్ధాంతంతో భారతదేశం ఎప్పుడూ ఒక్కటిగా లేదని, ఇది ఒక జాతి కానే కాదని, భారతజాతి ఒక జాతుల సమూహం మాత్రమే అనే తప్పుడు వాదాన్ని మన భారతీయుల మెదళ్ళలోకి ఎక్కించారు. అది ఎంతలా అంటే మన చరిత్ర పుస్తకాలలోను, పాఠ్యపుస్తకాలలోను మనకి మనమే వ్రాసుకొని మనం బట్టీపట్టే అంతగా ఆ పాశ్చాత్య చరిత్రకారులు వక్రీకరించారు.

ఈ దేశం వివిధ జాతుల సమూహం కాబట్టి భారతదేశాన్ని భారత ఉపఖండంగా పేరుపెట్టి మన దేశంలో జాతీయతకు విఘాతం కలిగించే బీజాన్ని నాటారు. మనకు తెలియకుండా మన జాతిని విభజించడానికి మన జాతికి "భిన్నత్వంలో ఏకత్వం" అనే గొప్ప తప్పుడు బిరుదు ఇచ్చారు. మనమంతా ఆ తప్పుడు చరిత్రనే చదువుకుంటూ, మనం ఎంతో గొప్ప వాళ్ళుగాను, ఎన్ని విభేదాలు ఉన్నా ఒక్క దేశంగా కలిసి మెలిసి ఉంటున్నామని గొప్పగా పొంగిపోతున్నాము.

మన దేశంలోని హిందువులంతా ఉదారవాదులుగా, గొప్పవారుగా, లౌకికవాదులుగా ఎవరికి వారు కీర్తించుకుంటున్నారు, కాబట్టే! మనమంతా ఒక్క దేశంగా కలిసి ఉండగలుగుతున్నాము అని అనుకుంటున్నారే తప్ప, మనమంతా ఒకే జాతి అని అన్ని ప్రాంతాల ప్రజలు అనుకోవడం లేదు.

మరీ ముఖ్యంగా మనదేశంలోని ప్రాంతీయ పార్టీల నాయకులు మన భారతీయులంతా ఒక్క జాతి అని అస్సలు అనుకోవడమే లేదు. ప్రాంతీయ పార్టీల నాయకులు ఆ రాష్ట్రం వాళ్ళ సొంత జాగీరులా, ఈ దేశం యూనియన్ ఆఫ్ స్టేట్స్‌గా భావిస్తున్నారు. వారికి వారి స్వార్థప్రయోజనాలే ముఖ్యం తప్ప దేశం, జాతి ప్రయోజనాలు వారికి పట్టడం లేదు. కాబట్టి జాతీయవాద స్ఫూర్తికి, ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ సమాఖ్యవాదంతో దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తూ, విభజన, ప్రత్యేక దేశం వంటి విషపూరిత ఆలోచనలు వెలిబుచ్చుతున్నారు. అంటే వారు దేశంలో జాతీయభావాలకు ఎంతనష్టం కలిగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

బ్రిటీష్‌వారు మన దేశాన్ని ఆక్రమించుకోవడానికి పూర్వం పరిపాలనాపరంగా దేశం చిన్నచిన్న రాజ్యాలుగా ఉన్నా కూడా ఆశేతుహిమాచల పర్యంతం ప్రజలంతా సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా, వారసత్వంగా ఒకేజాతిగా జీవించారు. రాజులు, రాజవంశాలు, రాజ్యాలసరిహద్దులు మారుతూ ఉండవచ్చు కానీ! మొత్తం దేశం అఖండ భారతదేశంగా ఒకే జాతిగా జీవించింది.

కానీ! భారతదేశంపై దండెత్తి కొంత భూభాగాలను ఆక్రమించుకొని పాలనసాగించిన ముస్లిమ్ పాలకుల కాలంలో ఇక్కడి ప్రజలను భయపెట్టి బలవంతంగా మతం మార్చిన కారణంగా మన దేశంలో హైందవేతరమైన ఇస్లాంమతం తయారైంది. (మిగతా రేపటి సంచికలో)

# అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీని సి.ఎం.నిలబెట్టుకోవాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి పైగా పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు తెలంగాణ ప్రభుత్వం కన్నా ఎక్కువ గౌరవ వేతనం ఇస్తానని సీఎం జగన్ ఇచ్చిన హామీ నిలబెట్టు కోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కోన లక్ష్మణ డిమాండ్ చేశారు.స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం లో ఏఐటీయూసీ నాయకులు వియ్యపు. రమణ తో కలిసి విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ అంగన్వాడి లు సమస్యలు పై అన్ని కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేసిన తర్వాత బుధవారం నిర్వహిం చిన ఐసీడీఎస్ సమీక్షాసమావేశంలో అంగన్ వాడి వేతనాలు పెంపు అంశం తప్ప



అన్ని చర్చించి కార్యకర్తలపై మరింత భారంపడే విధంగా నిర్ణయాలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నాలుగున్నర సంవత్సరాలుగా వేతనాలు పెంపుదల కోసం జరుగుతున్న ఆందోళనలను ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకొని ఉక్కు పాదంతో అణచివేస్తుందన్నారు. తీవ్ర ఆందోళనలో ఉన్న కార్యకర్తలు సమీక్ష సమావేశ నిర్ణయాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ఆ ఒక్కటి అడక్కు అన్న చందంగా వేతనాలు పెంపుదల సమస్యను తప్ప అన్ని చర్చించి యాప్‌లు మరిన్ని పెంచి మరింత అదనపు భారం కార్యకర్తలపై మోపారు తప్ప కార్యకర్తలకు ఏ ప్రయోజనం చేకూర్చకపోవడాన్ని లక్ష్మణ తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన తర్వాతనే తెలంగాణ ప్రభుత్వం రెండుసార్లు వేతనం పెంచడమే గాక మరిన్ని ప్రయోజనాలు కార్యకర్తలకు వచ్చే విధంగా హామీ ఇచ్చారు. ఇప్పటికైనా ఈ విషయాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వేతనాలు పెంచి పని భారం తగ్గించాలని లక్ష్మణ కోరారు.

# నూకాంబిక ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల నెలవేల్పు అయిన శ్రీ నూకాంబికా అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలులో భాగంగా శుక్రవారం బాలాలయంలో సరస్వతి దేవిగా అలంకరణలో నూకాంబిక అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ కమిటీ అమ్మవారికి కుంకుమ పూజలు, హెూమం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా నిర్వహించినఅమ్మవారి ఊంజల్ సేవ లో చైర్మన్ మురళీకృష్ణ కుటుంబ సభ్యులు, ధర్మకర్త గొల్లవిల్లి నరసింగరావు దంపతులు తదితరులు పాల్గొన్నారు. దసరా నవరాత్రుల ఉచిత అన్నదాన విరాళాలు దాతలు కాంధ్రేగుల నూకఅప్పారావు పరదేశమ్మ, కాంధ్రేగుల నాయుడు భాగ్యశ్రీ, పతనాల కామేశ్వరరావు రాజు దంపతుల సహకారంతో ఏర్పాటుచేసిన డబ్బులు అన్నసమారాధన ను దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బండారు ప్రసాద్, ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు, యనమంద్ర శ్రీనివాసు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కులు,చట్టాలపై అవగాహన కార్యక్రమం



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా సాధికారత విభాగ అధ్యక్షతన విద్యార్థినులకు మహిళా చట్టాలు, వాటి ఉపయోగాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రముఖ న్యాయవాది కూనిశెట్టి శ్రీనివాసు మాట్లాడుతూ మహిళా హక్కులు, చట్టాలు గురించి విద్యార్థినులకు అవగాహన కలిగిస్తూ, చట్టాలపై పట్టు సాధించాలని సూచనలు చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం కన్వీనర్ బి. లక్ష్మీ నరసమ్మ, అధ్యాపకులు డా.విజయలక్ష్మి, కె.సుజాత, నాగలక్ష్మి, పూజ, తేజస్విని, విద్యార్థినులు పాల్గొన్నారు.

# వ్యాఘ్ర వాహినిగా భక్తులకు దర్శనమిచ్చిన కన్యకా పరమేశ్వరి అమ్మవారు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక కూరగాయల మార్కెట్ సమీపంలోనున్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శరన్నవరాత్రి మహెూత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారికి శ్రీ చక్ర అభిషేకాలు, కుంకుమ పూజలు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. శ్రీ అమ్మవారి మంగళ వాయిద్యాలతో బేడాసేవ ఆలయ బేడ మండపంలో జరిగింది, శ్రీవాసవి మాత భక్తులకు శ్రీ వ్యాఘ్రవాహిని అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ బేడ మండపంలో సామూహిక సువాసినుల పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న. ఆలయ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి. కొరుపోలు జగదీశ్వరరావు. కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ పుప్పల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఏయూ తెలుగు విభాగంలో గుంటూరు శేషేంద్రశర్మ జయంతి వేడుకలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వకళాపరిషత్, తెలుగు విభాగం మరియు సంగీత నృత్యశాఖ, సమైక్యభారతి & విశాఖ రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరు శేషేంద్రశర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ముందుగా గుంటూరు శేషేంద్రశర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభకు తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ప్రముఖ వైద్య నిపుణులు,విశాఖ రస్ల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డా జి రఘురామారావు హాజరయ్యారు. వారు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ గుంటూరు శేషేంద్ర శర్మ కవిత్వం ఇంద్రజాలయుతమైనదని, తెలుగు సాహిత్యాన్ని ప్రపంచ మార్గం పట్టించిన ఇంద్రజాలకుడు శేషేంద్రన్నారు.ఆయన కవిత్వం ప్రజలభాషలో రాయబడి విప్లవ చైతన్యపూరిత స్పృహను కల్గిస్తుందన్నారు. చీకటి గుహలలోనుండి వెలికివచ్చిన కాంతిపుంజంలాంటిది ఆయన కవిత్వమని,ఆ కవిత్వంలో రస్లతతో పాటు సామాజిక దృకోణం కల్గించగల శక్తి ఉందని, పదునైన ఖడ్గాన్ని ఉపయోగించే వ్యక్తి నైపుణ్యం వలె శేషేంద్రకవిత్వంలో సృజనశీలత ఉందన్నారు.ప్రపంచ స్థాయి సాహిత్యంతో పోటీపడగల శక్తి శేషేంద్రకవిత్వంలో ఉందని



అందుకే తెలుగు సాహిత్యం నుండి నోబుల్ బహుమతికి నామినేట్ అయిన నాదేశం-నాప్రజలు కావ్య వైశిష్ట్యాన్ని నేటి యువతతో పాటు ప్రతి సాహితీకారుడు తెలుసుకోవాలన్నారు. ఈ నాడు చాలామంది రాజకీయనాయుకులు తమ ఉపన్యాసాలలో శేషేంద్ర కవితా పంక్తులను ఉదాహరిస్తూ యువతను ఊర్రూతలూగిస్తున్నారంటే అందుకు కారణం ఆయన కవిత్వం విప్లవ ప్రబోధం కలిగించే గొప్ప శక్తిసంపదతో కూడుకున్నదన్నారు.

విశిష్ట అతిథిగా విచ్చేసిన గీతం విశ్వవిద్యాలయ ఆంగ్ల విశ్రాంతాచార్యులు ఆచార్య ప్రయాగ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శేషేంద్ర కవిత్వంలో అద్భుతమైన ప్రతీకలు తొణికిసలాడుతాయన్నారు. భాష పరిణామశీలమైందని దానిని గ్రహించి రచనల్లో పొందుపరిచిన సాహిత్యం సమాజాభివృద్ధికి తోడ్పడుతుందని లేకపోతే సాహిత్య మనుగడ ప్రశ్నార్థకమౌతుందనే విషయాన్ని శేషేంద్ర కవితల్లో పొందుపర్చారన్నారు. ఆయనబహుభాషా పండితుడి కావటంచేత అనువాద సాహిత్యంలో విశేషమైన కృషిచేసారని తెలుగు సాహిత్య మాధుర్యాన్ని దశదిశలా విస్తరించిన సృజనశీల, అభ్యుదయ సాహితీకారుడన్నారు.ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ తెలుగు సాహితీ సంద్రాన్ని పరిపుష్టం చేసిన మహనీయుడు శేషేంద్రశర్మఅని కొనియాడారు

అనంతరం అతిథులను ఆచార్యులు, విద్యార్ధులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో తెలుగు ఆచార్యులు డా ఏ సీతారత్నం, డా ఏ ఈశ్వరమ్మ, ఆచార్య బూసి వెంకటస్వామి, డా కట్టెపోగు రత్నశేఖర్, డా పెండ్యాల లావణ్య, డా ఏ వెంకటేశ్వర్లు (యోగి ), శ్రీ అడపా రామకృష్ణ, సమైక్యభారతి జాతీయ సమన్వయకర్త శ్రీ పి.కన్నయ్య, డా॥ దామెర వెంకట సూర్యారావు, శ్రీ మేడా మస్తానరెడ్డి, డా మరడాన సుబ్బారావు, డా కె వి యస్ మూర్తి, పరమేశ్వరరావు, విస్సా రామకృష్ణ, పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపాలంటే మళ్ళీ జగనన్నే రావాలి అంటున్న కో ఆర్డినేటర్

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చెన్నా ఫంక్షన్ హాలు లో భీమిలి నియోజకవర్గం స్థాయి వైసిపి శ్రేణులు తో రాష్టానికి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం కి మూడు జిల్లాల కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి గారు - విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ. రాష్ట్ర వైసిపి పార్టీ పరిశీలకులు లేళ్ళ అప్పిరెడ్డి భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు హాజరయ్యారు.

కార్యక్రమం కి ముఖ్య అతిథిగా హాజరైన ప్రతినిథులకు అవంతి ఆద్వర్యంలో వైసిపి శ్రేణులు ఘన స్వాగతం పలకడం జరిగింది.

కార్యక్రమంలో బాగంగా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి గారి విగ్రహం కి పూల మాలలు వేసి సుమాంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలన చేసి వైయస్సార్ అమరహే అంటూ నినాదాలు పలికడం జరిగింది.

రాష్ట్రానికి జగనన్న ఎందుకు మళ్ళీ కావాలి అనే విషయం పై గడప గడపకు వెళ్ళి ప్రచారం చేసి పేదలు బ్రతుకులు బాగు పడాలంటే జగనన్న మళ్ళీ రావాలి కావాలి అని సమావేశం కి హాజరైన నియోజకవర్గం వైసిపి శ్రేణులు కి వైవి సుబ్బారెడ్డి గారు పిలుపు ఇవ్వడం జరిగింది.

సమీక్ష సమావేశం కి హాజరైన అశేష నాయకులు కార్యకర్తలు పట్ల సంతోషం వ్యక్తం చేసి భీమిలి అభ్యర్థి విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దు రాబోయే ఎన్నికల్లో భీమిలి అభ్యర్థి సోదరుడు అవంతి ని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపు ఇచ్చారు.

కార్యక్రమం ను ఉద్దేశించి వైవి సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో నేటి వరకూ పేదల పక్షాన నిలిచి వారి కోసమే బ్రతికే జగన్ మోహన్ రెడ్డి గారి లాంటి ముఖ్యమంత్రి నాయకుడు లేరని,ప్రజలకు మంచి సేవలు



అందించడం లో తండ్రి ఒక అడుగు వేస్తే తండ్రి వేసిన బాటలో పది అడుగులు వేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లో,సంక్షేమ పథకాల రూప కల్పన లో ప్రజలను సొంత కుటుంబం లా అక్కున చేర్చుకోవడం లో ఇలా ఒక్కటేంటి చెప్పే ప్రతీ మాటలో చేసే ప్రతీ పనిలో,వేసే ప్రతీ అడుగులో రాజన్న నే గుర్తు చేస్తున్నాడని ప్రజలకు మంచి చేయడానికి కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది జగనన్న కు ఉందని,ఆయన ఆలోచన ఎప్పుడూ ప్రజా శ్రేయస్సు వైపే ఉంటుందని,గత ప్రభుత్వాలు పాలనలో లాగా కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఏ ఒక్కరు కూడా నాకు సంక్షేమ పథకం అందలేదు అనకూడదని అందరికీ చేరేలా చేస్తున్నారని,ఇప్పుడు జరుగుతున్న యుద్ధం అధికార పక్షం ప్రతి పక్షం మధ్య కాదు అని పేదలకి పెత్తందార్ల కి మధ్య అని,జగన్ గారు పేదల పక్షాన నిలబడి పాలన అందిస్తుంటే అది చూసి ఓర్వలేక ప్రజల్లో జగనన్న కు మద్దతు తో పాటు ఎనలేనంత ఆదరణ కలుగుతుండంటంతో అక్కసు తో రాష్ట్రంలో లేని పోని అల్లర్లు సృష్టించేందుకు ఎన్నో కుట్రలు పన్నుతున్నారని ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్ర ప్రజలు జగనన్న వైపే ఉన్నారని ఆయన పాలనకే జై కొడుతూ మొగ్గుచూపుతున్నారు అని,ఇప్పుడు ఆయన చేపడుతున్న ప్రతీ పథకం ప్రతీ కార్యక్రమం ప్రజలు సంక్షేమం కోసమే అని,ఆయన పాలనలో అన్ని వర్గాలు తో పాటు బడుగు బలహీన వర్గాల వారికి పెద్దపీట వేసారని ఇది పేదల ప్రభుత్వం అని మీరంతా భాద్యత తో పని చేసి రాబోయే ఎన్నికల్లో జగనన్న ను ముఖ్యమంత్రి ని చేయాలని పిలుపునిస్తూ మాట్లాడారు.

అనంతరం అవంతి మాట్లాడుతూ నేను రాజకీయం లోకి వచ్చింది పదవులు అలంకరించడం కోసం కాదు నిరంతరం ప్రజలు మద్య ఉండి ప్రజలకు మంచి సేవలు అందించాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి తోడ్పాటు తో ఇదే భీమిలి నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా 1000 కోట్లు రూ నిదులు తో సంక్షేమం క్రింద పలు అభివృద్ధి పనులు చేయడం జరిగింది అని,ఈ నాలుగు ఏళ్ళలో నియోజకవర్గం నాయకులు సహాయ సహకారాలు అందించారు అని,జగన్ గారి పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని దానికి సాదృశ్యమై ఈరోజు గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం కి ప్రజలు మద్యకు వెళుతుంటే ప్రజలు నుంచి వస్తున్న మంచి స్పందన అని,అంచె అంచెలు గా భీమిలి నియోజకవర్గం అబివృద్ధి కి కట్టుబడి ఉన్నానని నాకు మాటలు చెప్పడం రాదని చేసేది ఏదో చేతలతో చేసి చూపడమే తెలుసు అని నేను ఎంత అభివృద్ధి పనులు చేసానో వాట్సప్ లలో చూసే వారికి కనపడదు వారు ప్రజలు మద్య లోకి వెళ్ళి వార్డు లలో గ్రామాల్లో తిరిగితే కనపడుతుంది అని రాబోయే ఎన్నికల్లో మీ అందరి చల్లని దీవెనలతో మళ్ళీ గెలిచి నియోజకవర్గం నుంచి మరింత అభివృద్ధి పథంలో నడుపుతానని మాట్లాడారు.

కార్యక్రమం లో మూడు జిల్లాల కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి గారు - విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గారు - రాష్ట్ర వైసిపి పార్టీ పరిశీలకులు లేళ్ళ అప్పిరెడ్డి గారు - భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు గారు - భీమిలి నియోజకవర్గం వైసిపి శ్రేణులు - ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు - సచివాలయం కన్వీనర్ లు గృహ సారథులు - కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఎన్సీడీ ట్రాంచ్ ఐ ఇష్యూ అక్టోబర్ 19, 2023న ఓపెన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఎన్‌బీఎఫ్‌సీ హెూల్‌సేల్, రిటైల్ రుణాలను అందించడంలో నిమగ్నమై ఉంది, అక్టోబర్ 16, 2023 నాటి ట్రాంచ్ ఐ ప్రాస్పెక్టస్‌ని దాఖలు చేసింది. అక్టోబరు 16, 2023 ('షెల్ఫ్ ప్రాస్పెక్టస్' తో పాటు 'ప్రాస్పెక్టస్'గా సూచిస్తారు) పబ్లిక్ ఇష్యూ కోసం రూ.వెయ్యి ముఖ విలువ కలిగిన రీడీమ్ చేయదగిన, నాన్ కన్వర్టబుల్ డిబెంచర్‌లు. బేస్ ఇష్యూ పరిమాణం రూ. 200 కోట్లు గ్రీన్ షూ ఆప్షన్‌తో రూ. 800 కోట్లు, మొత్తం 1,000 కోట్ల వరకు ("ట్రాంచ్ ఐ ఇష్యూ"), ఇది షెల్ఫ్ పరిమితి 3,000 కోట్లు ("ఇష్యూ"). ట్రాంచ్ ఐ ఇష్యూ అక్టోబరు 19, 2023, గురువారం ప్రారంభమైంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఇష్యూ, లిస్టింగ్ (నాన్-కన్వర్టబుల్ సెక్యూరిటీస్) నిబంధనలకు అనుగుణంగా నవంబర్ 2, 2023న ముగుస్తుంది. 2021 సవరించిన విధంగా (సెబీ ఎన్సీఎస్ నిబంధనలు). ఎన్‌సీడీలు బిఎస్‌ఈ, ఎన్‌ఎస్‌ఈలలో జాబితా చేయాలని ప్రతిపాదించబడ్డాయి, ఇష్యూ కోసం బిఎస్‌ఈ నియమించిన స్టాక్ ఎక్స్ఛేంజ్. ఎన్సీడీలు (ఐసీఆర్ఏ) ఏఏ (ఐసీఆర్ఏ లిమిటెడ్, కేర్ ఏఏ ద్వారా స్థిరమైనవిటీ కేర్ రేటింగ్స్ లిమిటెడ్ ద్వారా స్థిరమైనవి.

కనిష్ట అప్లికేషన్ పరిమాణం 10,000 (అంటే 10 ఎన్సీడీలు), ఆ తర్వాత 1,000 (అంటే 1 ఎన్సీడీ). ఈ ఇష్యూలో ఎన్లసీడీ కోసం 2, 3, 5,10 సంవత్సరాల మెచ్యూరిటీ ఎంపికలు ఉన్నాయి, అలాగే వరుసగా I, II, III, IV సిరీస్‌లలో వార్షిక కూపన్ చెల్లింపు అందించబడుతుంది. వివిధ వర్గాలలో ఎన్సీడీ హెూల్డర్‌లకు దిగుబడి సంవత్సరానికి 9.00 శాతం నుంచి 9.34 శాతం వరకు ఉంటుంది. ట్రాంచ్ I ఇష్యూ నికర రాబడిలో, కనీసం 75 శాతం తదుపరి రుణాలు, ఫైనాన్సింగ్ వడ్డీని తిరిగి చెల్లించడం/ముందస్తు చెల్లింపు కోసం వినియోగించబడుతుంది. కంపెనీ ఇప్పటికే తీసుకున్న రుణాల అసలు మొత్తం గరిష్టంగా 25 శా వరకు ఉంటుంది. సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగించబడుతుంది.

# దిమిలిలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మండలంలో గల దిమిలి గ్రామంలో రైతులకు శుక్రవారం నాడు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయాధికారి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దష్ట్యా వరి పొలాల్ని ఆశించే చీడ,పీడలు ఎప్పటికప్పుడు పరిశీలించి సస్య రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.ఎక్కువ గాఢత కలిగిన క్రిమి సంహారక మందుల పిచికారి వలన పంటకు మేలు చేసే మిత్ర పురుగుల స్థాయి తగ్గుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి,ఎ,ఇ.ఒ,మ్ పి.ఇ.ఓ, వి ఏ ఏలు, రైతులతో కలిసి పొలం పరిసరాలలో విశ్లేషణ జరిపి మిత్ర,శత్రు పురుగులను పరిశీలించారు. ఆకుముడత,సుడిదోమ నివారణకు పక్షి స్థావరాలు, పసుపు రంగు, జిగురు అట్టలు పెట్టాలని తెలియజేశారు. వరి, చిరుపొట్ట దశలో ఎకరానికి 20కేజీల యూరియాతో పాటు 15 కేజీల పొటాష్ ఎరువును వేయడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈవో యమ్.వి.రామారావు, ఎ ఈ ఓ కె.సంతోషి,వి వి ఎ బి.మేఘన తదితరులు పాల్గొన్నారు.

# నక్కపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు.ఈరోజు నక్కపల్లి మండలం లో కాగిత గ్రామంలో రైతులు వేసి ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు.రైతులు వరి పంట వేయడానికి ఎకరానికి ముప్పై నుండి ముప్పై ఐదు వేల వరకు ఖర్చు చేశారని అయినా వర్షాలు లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.నక్కపల్లి మండలం లో ఖరీఫ్ సీజన్లో 5,125 ఎకరాల్లో వరి సాగు చేయాల్సి ఉండగా కేవలం 1,219 ఎకరాల్లో మాత్రమే వరి సాగు చేశారని, అంతేకాకుండా 49.1 శాతం మాత్రమే వర్షపాతం నమోదైందన్నారు, అంతేకాకుండా మండలం పరిషత్ సర్వసభ్య సమావేశంలో కూడా నక్కపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని తీర్మానం కూడా చేశారని తెలిపారు అయినా ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించకుండా నిర్లక్ష్యం చేస్తూ రైతులకు అన్యాయం చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం రైతులను ఆదుకోవాలని చిత్తశుద్ధి ఉన్నా వెంటనే నక్కపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను, కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో రైతులు పి.వీరబాబు,డి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అవంతి చొరవతో రైతులకు సత్వర పరిహారం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పద్మనాభం మండల రెవెన్యూ కార్యాలయంలో ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చిన రైతులుకు రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి యంఆర్వో వేణు మాట్లాడుతూ పద్మనాభం మండలంలో ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం పరిహారంగా ఉడా అప్రూవుడ్ లే అవుట్ భూమిని రిజిస్ట్రేషన్ చేసి పత్రాలను త్వరితగతిన అందించాలని మన శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేయడంతో భీమిలి నియోజకవర్గం మూడు మండలాలలో కెల్లా పద్మనాభం మండలంలో 450 మంది రైతులుకు సత్వరమే పంపిణీ చేయడం జరిగింది అని ఇందులో అవంతి శ్రీనివాసరావు కృషి ఎనలేనిదని మాట్లాడారు.

కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ జగనన్న పాలనలో వివక్ష లేదని, పార్టీలు చూడకుండా దళారి వ్యవస్థ లేకుండా ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, జగనన్న కోలనీ నిర్మాణం విషయంలో మన నియోజక వర్గంలో మూడు మండలాల్లో 2 వేలు ఎకరాలు అందులో పద్మనాభం మండలంలో భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా రైతులు స్వచ్ఛందంగా 450 ఎకరాలు తమ భూమిని ఇవ్వడం జరిగింది అని వారికి సత్వరమే పరిహారం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పదే పదే చెప్పడంతో ఆయన ప్రత్యేక దృష్టిపెట్టి సత్వర పరిహారం అందించేలా చేసారని, రాష్ట్రంలో అక్కడ జగనన్న భీమిలిలో ఇక్కడ నేను ఉండగా ప్రజలకు మంచి చేయడానికి అలసత్వం చూపడం జరిగిందని, మంచి పాలన అందించడానికి ముందు ఉంటానని, రాబోయే దినాల్లో బోగాపురం ఎయిర్ పోర్ట్, విశాఖ జిల్లా రాజధానిగా వస్తున్న తరుణంలో భూములు బంగారమయం కాబోతుంది కనుక ఎవరెన్ని ప్రలోభాలు ఆశలు చూపినా అమ్మ వద్దని, రైతులు విషయంలో అలా ఇలా అయిందని కొంత మంది కావాలని చేసిన తప్పుడు ప్రచారంలో ఎలాంటి నిజం లేదని ఎవరెన్ని తప్పుడు ఆరోపణలు ప్రచారాలు చేసిన దానికి సరైన పని తీరుతో ఈవిధమైన పాలన అందించడమే మాకు తెలుసునని మళ్ళీ అందరి దీవెనలతో రాబోయే ఎన్నికల్లో గెలిచి ఇదే నియోజకవర్గంలో మరిన్ని సేవలు అందిస్తానని మాట్లాడారు.

అనంతరం అవంతి చేతులు మీదుగా భూములు ఇచ్చిన వారికి ఉడా అప్రూవుడ్ లే అవుట్ పట్టాలు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యంఆర్వో వేణు గోపాల్ - రెవెన్యూ యంత్రాంగం - వైసిపి శ్రేణులు సచివాలయం కన్వినర్‌లు గృహ సారథులు కార్యకర్తలు - ప్రజలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో వెలుగులు నింపిన తెలుగు తేజాలు



సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఏషియన్ గేమ్స్‌లో పతకాలు సాధించిన ఏపీ క్రీడాకారులు కోనేరు హంపి, బి.అనూష, యర్రాజీ జ్యోతి కలిశారు.

జాతీయ, అంతర్జాతీయ క్రీడలలో పతకాలు సాధించిన క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, క్రీడలకు మరింతగా ప్రాధాన్యతనిస్తున్నామని సీఎం వైఎస్ జగన్ తెలిపారు.

ఇటీవల చైనాలోని హాంగ్జౌ నగరంలో జరిగిన 19వ ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన కోనేరు హంపి, బి.అనూష, యర్రాజీ జ్యోతి, తాము సాధించిన పతకాలను సీఎం వైఎస్ జగన్‌కు చూపించారు.

స్పోర్ట్స్ పాలసీ ప్రకారం క్రీడాకారులకు ఇచ్చే నగదు పురస్కారాన్ని ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది.

1. మైనేని సాకేత్ సాయి (విశాఖపట్నం) టెన్నిస్, ఏషియన్ గేమ్స్ సిల్వర్ మెడల్ విజేతకు, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 20 లక్షలు.
2. వెన్నం జ్యోతి సురేఖ (ఎన్టీఆర్ జిల్లా) ఆర్చరీ, ఏషియన్ గేమ్స్‌లో 3 గోల్డ్ మెడల్స్ విజేతకు, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 90 లక్షలు.
3. కిడాంబి శ్రీకాంత్ (గుంటూరు) బాడ్మింటన్, ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్ మెడల్ విజేతకు, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 20 లక్షలు.
4. ఆర్. సాత్విక్ సాయిరాజ్ (రాజమహేంద్రవరం) బాడ్మింటన్, ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్, గోల్డ్ మెడల్ విజేతకు, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 50 లక్షలు.
5. యర్రాజీ జ్యోతి (విశాఖపట్నం) అథ్లెటిక్స్, ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్ మెడల్ విజేతకు, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 20 లక్షలు.
6. బొమ్మదేవర ధీరజ్, ఆర్చరీ, ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్ మెడల్ విజేతకు, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 20 లక్షలు.
7. కోనేరు హంపి (ఎన్టీఆర్ జిల్లా) చెస్, ఏషియన్ గేమ్స్‌లో సిల్వర్ మెడల్ విజేతకు, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 20 లక్షలు.
8. బి.అనూష (అనంతపూర్) క్రికెట్, ఏషియన్ గేమ్స్‌లో గోల్డ్ మెడల్ విజేతకు, ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నగదు బహుమతి రూ. 30 లక్షలు.

ఈ నగదు పురస్కారంతో పాటు గతంలో పతకాలు సాధించినందుకు ఇచ్చే ప్రోత్సాహక బకాయిలు మొత్తం కలిపి రూ. 4. 29 కోట్లు ప్రభుత్వం ఈ సందర్భంగా విడుదల చేసింది.

ఇటీవల జరిగిన ఏషియన్ గేమ్స్‌లో ఏపీ క్రీడాకారులు మొత్తం 11 పతకాలు (5 గోల్డ్, 6 సిల్వర్) సాధించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే రోజా, శాప్ ఎండీ హెచ్.ఎం.ధ్యానచంద్ర, శాప్ అధికారి రామకృష్ణ.

# ఆధునిక సాహిత్యవేత్త గుంటూరు శేషేంద్ర శర్మ



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ఆధునిక సాహిత్యంపై తనదైన ముద్ర వేసుకొని, ఎన్నో అద్భుతమైన కావ్యాలకు రూపం పోసిన గొప్ప దార్శనికుడు గుంటూరు శేషేంద్ర శర్మ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు.

భీమిలి ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి ఆధ్వర్యంలో గుంటూరు శేషేంద్ర శర్మ 96వ జయంతి వేడుకలు వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణారావు మాస్టర్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గంటా నూకరాజు శర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. నెల్లూరు జిల్లాలో 20 అక్టోబర్, 1927లో జన్మించిన శర్మ ఆంధ్ర యూనివర్సటీ, మద్రాస్ యూనివర్సిటీలో విద్యను అభ్యసించారని అన్నారు. కవిగా రూపాంతరం చెందిన తరువాత జన బాహుళ్యంలో శేషేంద్రగా సుపరిచితులైన శర్మ తెలుగు కవి, విమర్శకుడు, సాహితీ వేత్త, వక్త అని అన్నారు. సాంస్కృత, ఆంధ్ర, ఆంగ్ల భాషల్లో పండితుడని చెప్పారు. ఎన్నో పుస్తకాలు, రచనలు, కవితలు రాసిన గుంటూరు శేషేంద్ర శర్మకు సాహిత్య అకాడమి అవార్డు లభించిందని అన్నారు. ఇలాంటి కవులు, రచయితలు గురించి నేటి సమాజానికి తెలియజేయవలసిన అవసరం ఉందని గంటా నూకరాజు అన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ గౌరీ పరమేశ్వరి ఆలయంలో ఘనంగా ప్రదక్షిణ పూర్వక రథోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గవరపాలెంశ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా శుక్రవారం పొందూరు గౌరీ ప్రశాంత్ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు అంపోలు గోపాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు భద్రకాళి దేవిగా అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ మండపంలో సామూహిక మహిళలచే సహస్రనామపూజ, అర్చన, భక్తులచే ఘనంగా నిర్వహించారు. ప్రదక్షిణ పూర్వక రథోత్సవం ఆలయ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం



కమిటీ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ధ రమణాజీ, కోశాధికారి కర్రి శివసూరి నారాయణ, ఏ.ఎన్.ఆర్. నర్సింగరావు, పెంటకోట బాలకృష్ణ, పెంటకోట ఉమామహేశ్వర రావు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో ఘనంగా సరస్వతి పూజ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి గవరపాలెం లో ప్రసిద్ధి చెందిన శతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా ఉత్సవాలులో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు భోగాపురపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో అమ్మవారి కుంకుమ పూజలు, హెూమాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉదయగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరణ చేశారు. సరస్వతి పూజ సందర్భంగా నెల్లూరు నానాజీ, మాధురి లక్ష్మి, కర్రి వెంకటరమణ బాబు, లక్ష్మీ తులసి దంపతుల విరాళంతో ఆలయం వద్ద విద్యార్థినీ విద్యార్థులకు, పారిశుద్ధ్య కార్మికులకు పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు, టవల్స్‌ను పంపిణీ చేశారు. ఈ నవరాత్రి అన్ని రోజులు భవాని మాల ధారణ భక్తులకు ఆలయ కమిటీ అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆలయం వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ నిర్వహకులు కాండ్రేగుల నాయుడు, చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, శ్రీ నూకంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, పొలిమేర శ్రీను, బుద్ధ సంతోష్, ఆళ్ల మధు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 'కృష్ణం వందే జగద్గురుమ్' సినిమా షూటింగ్ ప్రారంభించిన వైసీపీ నేత రత్నాకర్




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని రింగు రోడ్డు జంక్షన్‌లో గల సన్ క్యాస్టిల్ హెరిటల్లో శుక్రవారం అనకాపల్లి వైకాపా పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ "కృష్ణం వందే జగద్గురుమ్" అనే కొత్త సినిమాను ప్రారంభించారు. చిత్ర నిర్మాతలు ఆహ్వానం మేరకు రత్నాకర్ సినిమాను క్లాప్ కొట్టి ప్రారంభించారు. యాన్వి ప్రొడక్షన్స్ వారు శెట్టి రాజేష్ నాయుడు దర్శకత్వంలో తయారవుతున్న ఈ యూత్ ఫుల్ సినిమాలో హీరోగా త్యాగరాజు, హీరోయిన్గా కొత్త అమ్మాయి అంజలి నటిస్తున్నారు. 'కృష్ణం వందే జగద్గురుమ్' సినిమాను కళ్యాణి సత్యశ్రీ నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ సభ్యులు డి.ఓ.పి అడ్డాడ శ్రీను, టైగర్ రాజా కస్తూరి, ఎరుకు నాయుడు, శెట్టి నాయుడు, మళ్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్యసురక్ష ప్రజలకు వరం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కె.కోటపాడులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు వరమని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించి డాక్టర్లు, వైద్య సిబ్బంది, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి కె.సీట్లు అందజేశారు. ప్రతి ఇంటికి వాలంటీర్లు వెళ్లి సర్వే చేసి అరోగ్య వివరాలు నమోదు చేసుకుంటున్నారన్నారు. తదను గుణంగా వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా 105 రకాల మందులు అందజేస్తున్నారని, 17 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని, పేదల ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ ఉందనేందుకు ఈ కార్యక్రమం నిదర్శనమని ఆయన తెలిపారు. పిండ్రంగి గ్రామంలో ఎక్కడికక్కడ మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజల అడుగాక ముందే వారి అవసరాలను తెలుసుకుని రోడ్లు డ్రైనేజీ, ప్రాధాన్యత భవనాలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు.




శుక్రవారం శ్రీ సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తున్న భీమవరంలో వేంచేసియున్న శ్రీ మావూళ్లమ్మ అమ్మవారు.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610,
7981904385







# సి.ఎం.పై మండిపడ్డ వంగలపూడి అనిత



ఉత్తరాంధ్రలోని ప్రకృతి సంపద, ప్రజల సొమ్ము, ప్రభుత్వ ఆస్తుల్ని కొల్లేయడానికే జగన్ రెడ్డికి ఉన్నపళంగా విశాఖపట్నంలో నివాసముండాలనే ఆలోచన వచ్చిందని, దానికోసం ఏకంగా సాగర నగరానికే తలమానికంగా నిలిచే రుషికొండను ముఖ్యమంత్రి బోడికొండగా మార్చేసి, ఆ కొండను తన అడ్డాగా మార్చుకుంటున్నాడని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత తెలిపారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆమె టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యా రాణితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఆ వివరాలు వారి మాటల్లోనే...

" రుషికొండపై ఉన్న రిసార్ట్స్, ఇతర పర్యాటక నిర్మాణాల్ని తొలగించి, తన రాజప్రాసా దం నిర్మించుకుంటున్న జగన్ రెడ్డి, నిర్మాణంలో భాగంగా ఒక్కో చదరపు అడుగుకి రూ.2.14 లక్షల వ్యయంతో, మొత్తంగా రూ.164కోట్లతో అంచనాలు రూపొందించడం జరిగింది. జగన్ తన రాజభవనం నిర్మించుకోవడానికి అప్పటికే అంతకుముందు రుషి కొండపై ఉన్న దాదాపు రూ.200కోట్ల విలువైన నిర్మాణాలను నేలమట్టం చేయించాడు. అక్కడి మట్టిని, ఇతరత్రా భవననిర్మాణ వ్యర్థాలను రూ.190కోట్లకు అమ్మేయడం జరిగింది. రూ.164కోట్ల అంచనావ్యయంతో రుషికొండపై తాను నివాసముండటానికి రాజభవనం నిర్మాణాన్ని మొదలుపెట్టి న జగన్ రెడ్డి, దాన్ని ఇప్పుడు ఆ వ్యయాన్ని ఏకంగా రూ.350 నుంచి రూ.400 కోట్లకు పెంచాడు.

రాష్ట్రంపై రూ.10లక్షలకోట్లకు పైగా అప్పులభారం మోపిన వ్యక్తి తన నివాసం కోసం రూ.400కోట్లు తగలేయడం ఎంత దారుణమో ప్రజలే ఆలోచించాలి.

రాష్ట్రంపై రూ.10లక్షలకోట్లకు పైగా అప్పులభారం మోపిన అప్పుల అప్పారావు జగన్ రెడ్డి ప్రజలకు అరకొర సంక్షేమం అందిస్తూ, ఉద్యోగులకు సరిగా జీతాలు, పింఛన్ దారులకు నెలానెలా సక్రమంగా పింఛన్లు అందించకుండా తన ప్యాలెస్ నిర్మాణానికి మాత్రం ఏకంగా రూ.350 కోట్ల నుంచి రూ.400కోట్లు వెచ్చిస్తున్నాడు. ప్రజలు..రాష్ట్రం ఎలా పోతే నాకేంటి, నా దర్జా రాజభోగాలు మాత్రం తగ్గకూడదన్నదే జగన్ రెడ్డి ఆలో చన. కేవలం లక్షా40వేల చదరపు అడుగుల భవన నిర్మాణానికి రూ.400కోట్లు ఖర్చు చేయడం ఎంత దారుణమో ప్రజలు ఆలోచించాలి.

కేవలం తాను, తన భార్య ఉండటంకోసం పర్యాటక ప్రదేశాన్ని కబళించి మరీ రూ.400కోట్లతో భారీ రాజభవనం నిర్మిస్తున్న జగన్ రెడ్డి పేదవాడా?లి లిబాత్రూమ్ నిర్మాణానికి రూ.25లక్షలు వెచ్చిస్తున్నాడంటనే అర్థం చేసుకోవచ్చు.. జగన్ ఎంతగా రాజభోగాలు అనుభవిస్తున్నాడో!లి

గతంలో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లోఉన్న తరుణంలో చంద్రబాబునాయుడు ముఖ్యమం త్రిగా ఉండి , రాజధాని అమరావతిలో ప్రభుత్వభవనాల నిర్మాణం చేపట్టారు. ఆనాడు సచివాలయం శాసనసభ శాసనమండలి హైకోర్ట్ వంటి వాటి నిర్మాణానికి చదరపు అడుగుకి రూ.6వేల చొప్పున ఖర్చు పెట్టారు. దానికే చంద్రబాబు ఇష్టమొచ్చినట్టు ప్రజలసొమ్ము కాజేస్తున్నాడని వైసీపీనేతలు గగ్గోలు పెట్టారు. మరిప్పుడు అదే వ్యక్తు లు అప్పులు అప్పారావు అడ్డగోలుగా దాదాపు రూ.400కోట్ల వ్యయంతో తానొక్కడే ఉండటంకోసం రుషికొండపై నిర్మిస్తున్న రాజభవనం గురించి దానికోసం తగలేస్తున్న ప్రజలసొమ్ము గురించి ఎందుకు మాట్లాడరు? చంద్రబాబు అమరావతిలో నిర్మించిన భవనాలు మొత్తం ప్రజలకోసం.. ప్రభుత్వం కోసమే నిర్మించారు తప్ప, ఆయనకోసం కాదు. కానీ నేడు జగన్ రెడ్డి రుషికొండపై నిర్మిస్తున్న ఏడంతస్తుల భారీ భవన సుముదాయం మొత్తంలో ఆయన, ఆయన భార్య, సెటల్మెంట్లు చేసే సజ్జల, పార్టీ వ్యవహారాలు చక్కబెట్టే విజయసాయి తప్ప ఎవరూ ఉండరు. కేవలం నలుగురు, ఐదు గరు ఉండటానికి పర్యాటకప్రాంతాన్ని కబళించి మరీ రూ.400కోట్లతో నిర్మాణాలు చేస్తున్న జగన్ రెడ్డి పేదవాడా? జగన్‌రెడ్డి రాజభవనంలో నిర్మిస్తున్న బాత్రూమ్ నిర్మాణ ఖరీదే రూ.25లక్షలు. ప్రజలకు సంక్షేమం అందించడానికి, ప్రాజెక్టులు కట్టడానికి డబ్బులు లేవు మొత్తం రాష్ట్రం అప్పుల్లో ఉందని కూనిరాగాలు తీసే జగన్ రెడ్డి మంత్రులు రుషికొండ నిర్మాణానికి వందలకోట్లు దుర్వినియోగం చేయడాన్ని ఏమనాలి ? జగన్ రెడ్డి వాలకం చూస్తే రుషికొండను శాశ్వతంగా తనపరం చేసుకోవడానికే దానిపై అంతసొమ్ముతో భవనం నిర్మిస్తున్నాడనే సందేహం కలుగుతోంది. జగన్ రెడ్డికి విలాస భవనాలపై ఉన్న వ్యామోహం దేశంలో ఎవరికీ ఉండదు. ఇప్పటికే ఊరికొక ప్యాలెస్ నిర్మించుకున్న జగన్ రెడ్డి లండన్లోకూడా ఒక భారీ ప్యాలెస్ కొనబోతున్నాడని తెలి సింది.

జగన్ రెడ్డి ప్రజలసొమ్ముతో నిర్మించే భవనాలు కొట్టేసే సంపదంతా ఏదో ఒకనాడు ప్రజల పరం కాక తప్పదులి

జగన్ రెడ్డి రుషికొండపై తాను ఉండటానికి నిర్మిస్తున్న భవనానికి వెచ్చిస్తున్న రూ.400కోట్ల సొమ్ముతో కొన్నేళ్లపాటు పేదలకు అన్నాక్యాంటీన్ల ద్వారా కడుపు నింప వచ్చు. అదే సొమ్ముతో ఎన్నో గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పించవచ్చు. వృద్ధులు, వికలాంగులకు కొన్నేళ్లు పింఛన్లు ఇవ్వవచ్చు. కానీ ఇలాంటి మంచిపనులు చేయడానికి జగన్ రెడ్డికి మనసురాదు. జగన్ రెడ్డి ఈ విధంగా ప్రజలసొమ్ముతో కట్టే భవనాలు ఆక్రమించే ఆస్తులు అన్నీ ఏదో ఒకనాడు ప్రజలపరం కాక తప్పదు." అని అనిత హెచ్చరించారు.

**పేదకుటుంబం ఉండటానికి సెంటుస్థలం సరిపోతుందా నువ్వు నీ భార్య ఉండటానికి మాత్రం భారీ రాజభవనాలు కావాలా ఇదేం న్యాయం జగన్ రెడ్డి? : గుమ్మడి సంధ్యారాణి**

వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు చంద్రబాబునాయుడు ముఖ్యమం త్రిగా ఉన్నప్పుడు వై.ఎస్ కుటుంబానికి ఉండటానికి ఇల్లులేదని హైదరాబాద్ లో ఉన్న చిన్న ఇంటిని కూడా ఆర్థిక సమస్యల వల్ల అమ్ముకోవాల్సి వచ్చిందని అలాంటి కుటుంబం నుంచి వచ్చిన జగన్ రెడ్డి అతి తక్కువ సమయంలో ప్రతి నగరంలో విలాసవంతమైన రాజభవనాలు నిర్మించే స్థితికి ఎలా వచ్చాడో ప్రజలే గ్రహించాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి సూచించారు.

" ఇడుపులపాయలో పెద్ద రాజభవనం పులివెందులలో ఒక రాజభవనం.. బెంగుళూ రులో అమెరికా శ్వేతసౌధాన్ని తలపించే భారీ రాజప్రాసాదం హైదరాబాద్‌లో మరో రాజభవనం తాడేపల్లిలో తాను ఉంటున్న భారీ నివాససముదాయం ఇవీ జగన్ రెడ్డి నివాసమందిరాలు. వీటిని ఇళ్లు అనడం అంటే వాటి హంగుని నిర్మాణ కౌశలాన్ని కించపరచడమే అవుతుంది.

చంద్రబాబు ఆనాడు రాజధానిలో కేవలం రూ.560కోట్లతో ప్రభుత్వ మరియు, ఇతర అవసరాలకోసం అనేక నిర్మాణాలు చేపడితే, నేడు జగన్ రెడ్డి కేవలం తాను, తన శ్రీమతి ఉండటంకోసం రూ.400కోట్లతో రుషికొండపై భారీ భవనం నిర్మించుకుంటున్నా డు. ఇంత తక్కువ సొమ్ముతో భారీ రాజ భవనం నిర్మించుకుంటున్న జగన్ రెడ్డి నిజంగా పేదవాడే. తాను పేదవాడినని చెబుతున్న జగన్ రెడ్డి నిజంగా సైకోనే. ఎందుకంటే ముఖ్యమంత్రిగా నాలుగున్నరేళ్లు పూర్తిచేసుకున్నా కూడా ఇప్పటికీ ఆయన చెప్పే అబద్ధాలు అసత్యాలు వింటే అదే నిజమనిపిస్తోంది. జగన్ రెడ్డిని విశాఖపట్నానికి రమ్మని ఎవరు అడిగారు.. అక్కడి ప్రజలే ఈ సైకో ముఖ్యమంత్రి వస్తే తమ పరిస్థితి ఏమిటా అని భీతిల్లిపోతున్నారు. ఇప్పటికే విజయసా యిరెడ్డి సహా జగన్ రెడ్డి.. అతని పార్టీవాళ్లంతా కలిసి విశాఖనగరాన్నికబ్జాలకు, సెటిల్మెంట్లకు, దోపిడీలకు కేరాఫ్ గా మార్చారు.

నలుగురు సభ్యులుండే పేదకుటుంబం ఉండటానికి సెంటుస్థలం సరిపోతుందా జగన్ ఆయన భార్య ఉండటానికి మాత్రం లక్షా40వేల చదరపు అడుగుల భారీ రాజభవనం కావాలా?

నలుగురు సభ్యులుండే పేద కుటుంబం నివాసముండ టానికి సెంటు స్థలం సరిపోతుం దని చెబుతున్న జగన్ రెడ్డి, తాను.. తనభార్య ఉండటానికి మాత్రం లక్షా40వేల చదరపు అడుగుల్లో భారీభవనం ఎందుకు నిర్మించుకుం టున్నాడు? బాత్రూమ్ నిర్మాణానికి రూ.25లక్షలు ఎందుకు వెచ్చిస్తున్నాడు. నిజంగా పేదలపై.. అక్కచెల్లెమ్మలపై జగన్ రెడ్డికి అంత ప్రేమే ఉంటే, వారికి ఇళ్ల నిర్మాణానికి ఇంటికి రూ.20లక్షలు ఎందుకు ఇవ్వడు? రాత్రికి రాత్రి ప్రజలసొమ్ము గజదొంగలా దోచేస్తున్న జగన్ రెడ్డి పైకి మాత్రం బీదఅరుపులు అరుస్తున్నాడు. జగన్ రెడ్డి పాదప్రభావం వల్లే నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇలాంటి దౌర్భాగ్యపు పరిస్థితి వచ్చింది. 150 స్థానాలు గెలిచానని విర్రవీగడం తప్ప.. ప్రజలకు మంచిచేయడం.. సుపరిపాలన అందిచడం మాత్రం చేతకాదు. నాలుగున్నరేళ్లపాటు కబుర్లు, కట్టుకథలతో కాలక్షేపం చేసిన జగన్ రెడ్డి బటన్ నొక్కుడుతో ప్రజల్ని ఉద్ధరిస్తున్నానని దీర్ఘాలు తీసి మరీ చెబుతున్నాడు.

జగన్ రెడ్డి తమకు ఇచ్చిన హమీలు ఏవీ నెరవేర్చకుండా తన సుఖంకోసం అన్నీ చేసుకుంటున్నాడని ప్రజలకు అర్థమైంది. రెండు కిలోమీటర్ల దూరానికే రెండుసార్లు హెలికాప్టర్ వినియోగించినప్పుడే జగన్ రెడ్డి ఎంత పేదవాడో ప్రజలు గ్రహించారు. కరో నా సమయంలో వేలాది ప్రజలు చనిపోయినా ఏనాడూ ఒక్క ఇంటి ముఖం కూడా చూడని జగన్ రెడ్డి.. నేడు పేదలకోసం తాను ఉన్నానని చెప్పడం నిజంగా సిగ్గుచేటు.


ప్రజల్లో తన బాగోతాలు బయటపెడుతున్నాడన్న అక్కసుతోనే జగన్ రెడ్డి కక్షకట్టి చంద్రబాబుని జైలుకు పంపాడులి

40 రోజులుగా ఏ తప్పూ చేయని చంద్రబాబుని జైల్లో పెట్టిన జగన్ రెడ్డి తాను మాత్రం ఏ తప్పూ చేయనివాడిలా నీతివాక్యాలు ఉపదేశిస్తున్నాడు. నిజంగా చంద్రబాబు తప్పు చేసుంటే జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లు ఆగేవాడు కాదు. ముఖ్యమంత్రి అయిన మరుక్షణమే ఆయన్ని జైలుకు పంపేవాడు. కేవలం చంద్రబాబు ప్రజల్లోకి వెళ్తూ.. తన అవినీతిని, దోపిడీని, దుర్మార్గాలను ప్రజలకు తెలియ చేస్తున్నాడనే ఆయనపై కక్ష కట్టి అన్యాయంగా జైలుకు పంపాడు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా కుటిల రాజకీయాలు చేసినా ప్రజలు వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసి జగన్ రెడ్డిని శాశ్వతంగా రాష్ట్రం నుంచి తరిమికొట్టడం ఖాయం." అని గుమ్మడి సంధ్యారాణి హెచ్చరించారు.










VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, ,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676